**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక



**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



సంపుటి : 02 సంచిక :117 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, గురువారం.20.03.2025 పేజీలు :8, వెల : రూ.4


## ఆవిర్భావ సభ విజయవంతం అందరికీ థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్

అమరావతి, పలనాడు జ్యోతి : పిఠాపురం నియోజకవర్గంలోన చిత్రాడలో మార్చి 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరగడం తెలిసిందే. జయకేతనం పేరిట నిర్వహించిన ఈ సభ విజయవంతంగా ముగిసిన సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎన్డీయే పక్షాల నాయకులు, శ్రేయోభిలాషులు, సినీ పరిశ్రమ మిత్రులు తమకు శుభాకాంక్షలు తెలిపారని ఈ సందర్భంగా వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జనసేన పార్టీ భవిష్యత్తులో మరింత శక్తిమంతంగా ఎదగడంతో పాటు, సామాన్యుల గొంతుకగా పనిచేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలు, జాతీయ సమైక్యత లక్ష్యంగా మరింత బాధ్యతగా వ్యవహరిస్తుందని ఆయన వివరించారు. 'జయకేతనం' బహిరంగ సభ విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క జనసేన నాయకుడికి, జన సైనికులకు, వీర మహిళలకు పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వేదికపై కనిపించకపోయినా ఎంతో మంది కార్యకర్తలు ఈ వేడుక కోసం తెర వెనుక ఎంతో శ్రమించారని, వారి సహకారం వెలకట్టలేనిదని ఆయన అన్నారు. అంతేకాకుండా, ఈ వేడుకను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించడానికి సహకరించిన పోలీసు శాఖకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర పోలీసు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధికార యంత్రాంగం, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సహకారానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్, ఇతర శాసనసభ్యులు, పార్లమెంట్



సభ్యులు, వివిధ జిల్లాల నాయకులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులకు, వైద్య సేవలు అందించిన డాక్టర్ సెల్ బృందానికి, వాలంటీర్లకు, మీడియా సిబ్బందికి, జనసేన శతఘ్ని బృందానికి ఆయన అభినందనలు తెలియజేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన సాంస్కృతిక విభాగం, ఫుడ్ కమిటీ, స్టేజ్ డెకరేషన్ బృందం, పారిశుధ్య సిబ్బందికి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సభకు స్థలం ఇచ్చిన దాతలకు, పారిశుద్ధ్య సేవలు అందించిన సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బందికి, తన వ్యక్తిగత భద్రతా సిబ్బందికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## ఏపీ లో ఉచిత బస్సు ప్రయాణంపైన కసరత్తు

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీ ప్రభుత్వం హామీల అమలు పైన కసరత్తు చేస్తోంది. 2025-26 వార్షిక బడ్జెట్ లో తల్లికి వందనం తో పాటుగా అన్నదాత సుఖీభవ అమలు కోసం నిధులు కేటాయించింది. మే నెలలో తల్లికి వందనం అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అన్నదాత సుఖీభవ మూడు విడతల్లో చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇక, ఇప్పుడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు పైన ప్రభుత్వం అధికారుల నుంచి నివేదిక కోరింది. క్షేత్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ఈ పథకం అమలు దిశగా కార్యాచరణ సిద్దం అవుతోంది.

జిల్లాల పరిధిలో ఉచిత బస్సు ప్రయాణం

ఉచిత బస్సు కూటమి నేతలు ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే అమలు చేసేలా ఆరు కీలక హామీలను ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు గ్యాస్ సిలండర్లతో పాటుగా.. బడ్జెట్ లో మరో రెండు పథకాలకు నిధులు కేటాయించారు. ఇప్పుడు




మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైన కసరత్తు చేస్తున్నారు. తాజాగా మండలిలో మంత్రి సంధ్యారాణి తాము ఇచ్చిన హామీ మేరకు మహిళలకు జిల్లాల పరిధిలో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని వెల్లడించారు.

ముగ్గురు మంత్రులతో కమిటీ

పథకం అమలు పై ఆ తరువాత పొరుగు రాష్ట్రాల్లో ఈ పథకం అమలు తీరు పైన అధ్యయనం కోసం ముగ్గురు మంత్రులతో కమిటీ నియమించారు. ఇప్పటికే మంత్రులు తెలంగాణ, కర్ణాటకలో పర్యటించి ఈ పథకం అమలును పరిశీలించారు. అధికారులు ఇచ్చిన నివేదికలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తే మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందని, అదనంగా 2,000ల కొత్త బస్సులు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఆర్టీసీ పై భారం మహిళలకు ఉచిత ప్రయాణం అమలుతో ఆర్టీసీకి నెలకు రూ.250 నుంచి రూ.260 కోట్ల వరకు రాబడి కోల్పోనుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ప్రతినెలా సర్దుబాటు చేయాల్సి ఉంటుందని తేల్చారు.

## బిల్ గేట్స్ తో చంద్రబాబు భేటీ - పలు ఒప్పందాలపై చర్చ

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : : బిల్? గేట్స్? సీఎం చంద్రబాబు దిల్లీలో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య దాదాపు 40 నిమిషాల పాటు పలు ఒప్పందాలపై చర్చ జరిగింది. బిల్ గేట్స్?తో అద్భుతమైన సమావేశం జరిగిందని చంద్రబాబు ఎక్స్?లో పోస్ట్? చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపామన్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం ఉపాధి కల్పన వంటి కీలక రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగాన్ని అన్వేషించామన్నారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ 2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం మన ప్రజలను శక్తివంతం చేయడంలో, లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు



తెలుపుతున్నట్లు పోస్టో పేర్కొన్నారు.

## ఆంధ్రాలో లాటరీలు, ఆన్‌లైన్ గేమింగ్ అనుమతించే ఆలోచన!

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టి దాదాపు ఏడాది పూర్తవుతోంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పన్నులు, జీఎస్టీ ఆదాయం క్రమంగా తగ్గుతూ ఉండటం ప్రభుత్వాన్ని వేధిస్తోంది. గతంలో జగన్ సర్కార్ కంటే ప్రస్తుతం పన్నుల వసూళ్లు తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం ప్రజల వద్ద ఖర్చు చేసేందుకు డబ్బు లేకపోవటమే అనే వాదన కూడా వినిపిస్తోంది.

ఆదాయం పొందే ప్రణాళికలు

ఇలాంటి పరిస్థితుల్లో ఏపీ సర్కార్ పన్ను ఆదాయాన్ని పెంచుకోవడానికి వివిధ అదనపు పన్నులు, సెస్‌ల ద్వారా రూ.13,100 కోట్ల వరకు ఆదాయం పొందే ప్రణాళికలను రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా లాటరీలు, ఆన్‌లైన్ గేమింగ్‌ను అనుమతించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఇప్పటి వరకు ఈ అంశంపై ప్రభుత్వం తరఫు నుంచి ఎలాంటి ప్రకటన చేయలేదు. సీఎం చంద్రబాబు దీనిపై త్వరలోనే నిర్ణయం




తీసుకునే అవకాశం ఉందని ఒక సీనియర్ అధికారి అందించిన సమాచారం ప్రకారం తెలుస్తోంది. ఏపీలో ప్రస్తుతం లాటరీలపై నిషేధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే లాటరీలు, ఆన్‌లైన్ గేమింగ్‌లపై ప్రతిపాదిత పన్నుపై చట్టపరమైన అభిప్రాయం కూడా అవసరమని సదరు అధికారి పేర్కొన్నారు.

కొత్త ఆదాయాల అన్వేషణ పనిలో..

ఆమోదం పొందిన తర్వాత వినోద పన్ను పెంపు సినిమా థియేటర్లు, పార్కులు, ఇతర పర్యాటక ఆకర్షణలలో అధిక ఛార్జీలకు దారితీస్తుంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, సూపర్ సిక్స్ పథకాల కింద ఎన్నికల ముందు వాగ్దానాలలో భాగంగా రాష్ట్రంలో అమలు చేయబడుతున్న మెగా సంక్షేమ పథకాలను కొనసాగించడానికి రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నందున, పన్ను ఆదాయం పెరగడం రాష్ట్ర ప్రభుత్వానికి చాలా కీలకంగా మారిపోయింది. కొత్త పన్ను ప్రతిపాదన ఆమోదించబడితే పన్ను ఆదాయం గణనీయంగా పెరుగుతుందని తెలుస్తోంది.

## ఎపి మండలిలో హాట్ హాట్ బొత్స - నారా లోకేష్ మధ్య వాగ్వాదం

### విద్యను కాషాయీకరణ చేస్తుందంటూ వైసిపి విమర్శలు
### విద్యలో మతం తీసుకురావద్దన్నలోకేష్
### గత అయిదేళ్లలో 12 లక్షల మంది డ్రాపౌట్
### ఇది వైసిపి నిర్వాకమేనంటూ మంత్రి ఫైర్

అమరావతి, పలనాడు జ్యోతి : ఎపి శాసనమండలిలో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడీ వేడి చర్చ జరిగింది.. ఒక నోక దశలో ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకున్నారు.. మరీ ముఖ్యంగా వైసిపి పక్ష నేత బొత్స సత్యనారాయణ, మంత్రి నారా లోకేష్ ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.. పాఠశాలల హేతుబద్ధీకరణపై శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. కొత్త విద్యావిధానాన్ని కాషాయీకరణ చేశారంటూ.. వైసీపీ ఎమ్మెల్సీ రవీంద్రబాబు ఆరోపించారు. హిందూమతం, హిందూ దేవుళ్ల అంటూ పలు అంశాలు పెట్టారని రవీంద్రబాబు అన్నారు. ఎమ్మెల్సీ రవీంద్రబాబు ఆరోపణలపై మంత్రి లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ఏపీని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సభలో వైసీపీ సభ్యుల పద్ధతి సరిగా లేదని చెప్పారు. సభలో కుల, మతాలను తీసుకురావద్దని అన్నారు. కులాల మతాలకు తమ ప్రభుత్వం సమానమైన ప్రాధాన్యం కల్పిస్తుందని తెలిపారు. దేవుడుకు వైసీపీ నేతలు ఎలాంటి ప్రాధాన్యం ఇచ్చారో అందరికీ తెలుసునని చురకలంటించారు.

విద్యలోకి మతం వద్దు

కాషాయీకరణ ప్రకారం సిలబస్ మార్పు చేశారనడం సరైంది కాదని చెప్పారు. విద్యలోకి రాజకీయాలు, మతాన్ని తీసుకొచ్చి వివాదాస్పదం చేయవద్దని అన్నారు. తమ మాటలు తప్పుగా ఉంటే రికార్డుల నుంచి తొలగించాలని మాజీ మంత్రి, శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈ వ్యాఖ్యలను తొలగించాలన్న బొత్స సత్యనారాయణ సూచనను మంత్రి లోకేష్ స్వాగతించారు. హిందీ తప్పని సరిగా నేర్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదని అన్నారు. మాతృభాషను ప్రోత్సహించాలని కేంద్రం తెలిపిందన్నారు. స్థానిక భాషతో పాటు హిందీ, ఇతర భాషలు నేర్చుకుంటే.. బాగుంటుందని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

బొత్స - లోకేష్ ల మధ్య మాటల యుద్ధం

పాఠశాలల హేతుబద్ధీకరణపై సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారా లోకేష్, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుధం కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా వెనుకబడి పోయాయని, 'నాడు-నేడు' పేరుతో విద్యా వ్యవస్థను పతనావస్థకు చేర్చారని టీడీపీ సభ్యులు మండిపడ్డారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు మంత్రి లోకేష్ . కాగా,మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లరనడం సరికాదని, మంత్రి గారికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదని బొత్స పేర్కొన్నారు.

మీ లెక్కలు తప్పు మంత్రి గారూ..



లోకేష్ వ్యాఖ్యలపై మండలి విపక్ష నేత బొత్స మాట్లాడుతూ 'గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనటం సరికాదు. మంత్రికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఏనాడూ 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భం లేదు. సౌకర్యాలు లేవనడం కరెక్ట్ కాదు. సౌకర్యాలపై సభ్యులందరినీ తీసుకెళ్లి స్టడీ టూర్ పెట్టండి. 2014-19 మధ్య స్కూల్స్ ఎలా ఉన్నాయి, 2019-24 మధ్య ఎలా ఉన్నాయో పెద్దలతో గ్రామసభలు పెట్టి చర్చిద్దాం. ఒక్కో ప్రభుత్వానికి ఒక్కొక్క విధానం ఉంటుంది. తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా ప్రోత్సహించాలన్నదే మా విధానం. ప్రాథమిక విద్య నుంచి టోఫెల్ విద్యను నేర్పించడం.. ఇంగ్లీష్ మీడియంలో ఐబి విద్యను అందించడం.. సెంట్రల్ సిలబస్ సిబిఎస్ఈని ప్రవేశపెట్టాం. మొన్న 80% మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాశారు. కిందిస్థాయి నుంచి కమ్యూనికేషన్ కోసం ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ ను అందుబాటులోకి తెచ్చాం. రేపు ఈ సబ్జెక్ట్ మీద చర్చించాలని మేం కోరాం. ఈరోజు ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని మేం వాయిదా తీర్మానం ఇచ్చాం. నేను తప్పు మాట్లాడితే రికార్డుల నుంచి నా మాటలను తొలగించండి. మేం క్షమాపణ చెప్పాలనడమేంటి?, ఎందుకు మేము క్షమాపణ చెప్పాలి?' అని ప్రశ్నించారు.

ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నాం - నారా లోకేష్

దీనికి లోకేష్ వివరణ ఇస్తూ, డ్రాపౌట్ లెక్కలను సభ ముందుంచారు.. అనంతరం మాట్లాడుతూ, 'ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదు. విద్య ప్రమాణాలు పెంచేందుకు కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నాం. ఐదవ తరగతి పిల్లలు రెండవ తరగతి తెలుగు చదవటానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులపై పూర్తిగా దృష్టి పెట్టాం. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తున్నాం. తరగతి గదుల్లో టెక్నాలజీని జోడించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా క్లాసుల నిర్వహణకు చర్యలు చేపట్టాం. వచ్చే ఏడాది నుంచి తల్లిదండ్రులకు విద్యార్థుల రిపోర్ట్ కార్డులు పంపిస్తాం. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణం' అని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు.

## 'అభివృద్ధిలో అగ్రపథంలో ఉంటే- 75%ప్రజలు పేదరికంలో ఎందుకుంటారు?'- రాష్ట్రాల తీరుపై సుప్రీంకోర్ట్ అసహనం

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : దేశంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. అభివృద్ధి విషయానికొస్తే అగ్రపథంలో ఉన్నామని, సంక్షేమ పథకాల ప్రస్తావన రాగానే 75 శాతం ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారని చెబుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది.

అర్హులకే సంక్షేమ పథకాలు!

సంక్షేమ పథకాలకు సంబంధించిన రాయితీలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం తేల్చిచెప్పింది. కానీ అనర్హులకు కూడా రాయితీలు అందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో రేషన్‌కార్డు ప్రస్తుతం పాపులారిటీ కార్డుగా మారిపోయిందని పేర్కొంది. రేషన్ కార్డులను పెద్దసంఖ్యలో జారీచేస్తున్నట్లు చెబుతున్న రాష్ట్రాలు తలసరి ఆదాయం విషయానికి వస్తే మాత్రం బాగా పెరుగుతోందని



నివేదిస్తున్నాయని సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇది ఎలా సాధ్యమని మండిపడింది. కోవిడ్ సమయంలో వలస కార్మికుల కష్టాలపై సుమోటోగా విచారణ చేపట్టిన సందర్భంగా సుప్రీంకోర్టు ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

## ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల సీఎంపీ కోసం కేంద్రం బుధవారం నిధులు మంజూరు చేసింది. ఈ రెండు మెట్రో ప్రాజెక్టులకు ఇచ్చిన మొబిలిటీ ప్లాన్ గడువు ఐదేళ్లు దాటి పోయింది. ఈ నేపథ్యంలో తిరిగి మరోసారి ఈ ప్లాన్ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సెంట్రల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం కోరింది. కేంద్రం సూచనలతో సీఎంపీ కోసం కన్సల్టెన్సీ సంస్థను టెండర్ల ద్వారా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎంపిక చేసింది. ఈ రెండు నగరాల్లో సమగ్ర మొబిలిటీ ప్లాన్ రూప కల్పన కోసం సిస్ట్ర ఎంవీఏ సంస్థను ఎంపిక చేసింది. విశాఖపట్నంలో రూ. 84.47 లక్షలు, విజయవాడలో రూ. 81.68 లక్షలతో ప్లాన్‌ను సంస్థ




రూపొందించనుంది. ఆయా పనుల కోసం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు సెంట్రల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం నిధులు మంజూరు చేసింది.

# ఈ నెల 25, 26 తేదీల్లో కలెక్టర్ల సదస్సు

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఈ నెల 25, 26 తేదీల్లో కలెక్టర్ల సదస్సును నిర్వహించనుంది. సచివాలయంలో జరిగే ఈ సదస్సులో రాష్ట్ర పరిపాలనలోని కీలక అంశాలను సమీక్షించనున్నారు. ముఖ్యంగా, జిల్లాల స్థాయిలో ప్రభుత్వ విధానాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించనున్నారు.

గత నిర్ణయాల అమలు సమీక్ష

ఈ సమావేశంలో, గతంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలు తీరును సమీక్షించనున్నారు. ప్రత్యేకంగా, పీ4 విధానంపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ప్రభుత్వ సేవల మరింత మెరుగుదల కోసం కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు.

వాట్సాప్ గవర్నెన్స్, పథకాల పంపిణీ

నూతనంగా ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ వ్యవస్థపై సమావేశంలో చర్చ జరగనుంది. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం, వాటిని పరిష్కరించడం వంటి అంశాలను చర్చించనున్నారు. అదనంగా, అర్హులకు సంక్షేమ పథకాలను వేగంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సీఎం ఆదేశించనున్నారు.

రాష్ట్ర అభివృద్ధిపై దిశానిర్దేశం


ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి వివిధ




విభాగాలపై సమీక్ష నిర్వహించి, కలెక్టర్లకు దిశానిర్దేశం చేయనున్నారు. ప్రభుత్వ పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థంగా ఉండేలా చర్యలు తీసుకోవడం ఈ సమావేశం యొక్క ప్రధాన లక్ష్యంగా భావిస్తున్నారు. కలెక్టర్ల సూచనలు, ఫీడ్బ్యాక్ తీసుకుని తగిన నిర్ణయాలు తీసుకోవచ్చు.

# గెట్ 2025 ఫలితాలు విడుదల

హైదరాబాద్, పలనాడు జ్యోతి : గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఇవాళ మధ్యాహ్నం అధికారులు ఫలితాలను విడుదల చేశారు. పరీక్ష రాసిన అభ్యర్థులు ఈ వెబ్‌సైట్‌లో https://goaps.iitr.ac.in/login ఫలితాలు తెలుసుకోవచ్చు. గేట్ పరీక్షను ఐఐటీ రూర్కీ నిర్వహించిన సంగతి అందరికీ తెలిసిందే. దేశవ్యాప్తంగా మొత్తం 8.37 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. సుమారు 80శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ఫిబ్రవరి 1, 2, 15, 16 తేదీల్లో పరీక్షలు నిర్వహించారు. స్కోరు కార్డులు మార్చి 28నుంచి మే 31వరకు డౌన్‌లోడ్ చేసుకునేందుకు వెబ్‌సైట్‌లో అందుబాటులో




ఉంచనున్నారు. డౌన్‌లోడ్ ఆలస్యం చేస్తే రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ గెట్ పరీక్షలు నిర్వహిస్తారనే సంగతి కూడా అందరికీ తెలిసిందే.

# కీలక బిల్లుకు శాసనసభ ఆమోదం

అమరావతి, పలనాడు జ్యోతి : ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపింది ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ.. ఈ రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే సునీత విలియమ్స్ కు అభినందనలు.. శుభాకాంక్షలు చెప్పింది శాసనసభ సునీత విలియన్స్ జీవితం స్ఫూర్తి దాయకం అన్నారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. తర్వాత అసెంబ్లీ లో క్వశ్చన్ అవర్ ప్రారంభం అయింది.. సంచార పశువైద్యశాలలు విశాఖ స్టీల్ ప్లాంట్ భూములలో. రైతులకు నష్టపరిహారం.. ఎమర్జెన్సీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యం..ఈ అంశలకు సంబంధించి చర్చ జరిగింది.. సంచార పశు వైద్యశాలలకు సంబంధించి గత ప్రభుత్వంలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని సభ్యులు ప్రశ్నించారు.. దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు.. ఉన్నత స్థాయి విచారణ జరిపిస్తామని మంత్రి అచ్చం నాయుడు హామీ ఇచ్చారు. ఇక, ఆంధ్రప్రదేశ్ లో సూపర్ స్పెషాలిటి వైద్యనికి సంబంధించి చర్చ జరిగింది.. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో మంచి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు మంత్రి సత్యకుమార్ ..క్యాన్సర్ కేర్ సెంటర్లు.. ట్రామా సెంటర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అయినప్పటికీ కూడా మెరుగైన వైద్యంపై దృష్టి పెడతామని సత్యకుమార్ చెప్పారు.. ఇవాళ ఏపీ అసెంబ్లీలో ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లు ప్రవేశపెట్టారు..ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది గతంలో ఉపాధ్యాయ బదిలీల్లో ఎలాంటి పారదర్శకత్వం ఉండేది కాదన్నారు మంత్రి లోకేష్.. బదిలీల్లో అనేక అవకతవకలు జరిగాయి అన్నారు.. ఇలాంటి వాటిని అరికట్టి బదిలీల్లో పారదర్శకత తేవడం.. విద్యావిధానం అందుబాటులో ఉండేలా చూడడం కోసం ఈ బిల్లు తీసుకొచ్చాం అన్నారు మంత్రి లోకేష్.. ఇవాళ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లు




ప్రవేశపెట్టారు.. ఆల్రెడీ ఇప్పటికే బడ్జెట్ కు సంబంధించి చర్చ జరిగింది కాబట్టి ఈ బిల్లు పై ప్రత్యేక చర్చ అవసరం లేదని ఆర్థిక మంత్రి ప్పయ్యావుల సభకు తెలిపారు.. దీంతో ద్రవ్య వినిమయ బిల్లును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించింది.. ఈ బిల్లు వల్ల. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అంటే ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి జీతాలు, బిల్లుల చెల్లింపులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాఫీగా చెల్లింపులు జరగడానికి ఆస్కారం ఉంటుంది.. ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందిన తర్వాత అసెంబ్లీ రేపటికి వాయిదా పడింది.

# వైఎస్సార్సీపీకి మరో షాక్ - ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

అమరావతి, పలనాడు జ్యోతి : మర్రి రాజశేఖర్ శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజును కలిసి రాజీనామా పత్రం అందజేశారు. స్పీకర్ ఫార్మాట్?లో రాజీనామా చేసారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని కోరారు. మర్రి రాజశేఖర్ పదవీ కాలం 2029వరకూ ఉంది. త్వరలో తెలుగుదేశం గూటికి మర్రి రాజశేఖర్ చేరనున్నట్లు సమాచారం. రాజీనామా ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కోరారు.

చిలకలూరిపేట ఇన్చార్జిగా విడదల మాజీ మంత్రి రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. రజనీని వైఎస్సార్సీపీ ఇంచార్జిగా నియమించిన నాటి నుంచి రాజశేఖర్? వైఎస్సార్సీపీకి దూరంగా ఉంటున్నారు. మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే వైఎస్సార్సీపీ నేతలు లాబీలో ఆయనతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. తాను నిర్ణయం తీసుకున్నానని రాజశేఖర్ తేల్చి చెప్పారు. వైఎస్సార్సీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు మర్రి తెలిపారు.



ఇప్పటివరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైఎస్సార్సీపీకి రాజీనామా చేసారు. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ ఇప్పటికే రాజీనామా చేయగా మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైఎస్సార్సీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య 5కు పెరిగింది. మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు తెలుస్తోంది. నెక్ట్స్ ఎవరంటూ మండలి లాబీలో విస్తృత చర్చ జరుగుతోంది.

మర్రి రాజశేఖర్ రాజీనామాతో పాటు తమ రాజీనామాలను వెంటనే ఆమోదించాలని గతంలో రాజీనామా చేసిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు స్పీకర్ను పట్టుబట్టారు. రాజీనామాలు ఆమోదించాలంటూ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ చైర్మన్ వద్ద నినాదాలు చేసారు.

ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. నా రాజీనామాను వెంటనే ఆమోదించాలని ఛైర్మన్‌ను కోరా. వైసీపీ సభ్యత్వానికీ రాజీనామా చేస్తా. కార్యకర్తలతో మాట్లాడి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా. -మర్రి రాజశేఖర్

# తెలంగాణలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ సెంటర్..!

హైదరాబాద్, పలనాడు జ్యోతి : అమెరికా మల్టీ నేషనల్ సంస్థ మెక్‌డొనాల్డ్స్ తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ ఇండియా గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఇండియా ఆఫీసును 2,000 మంది ఉద్యోగులతో ప్రారంభించనుంది. కాగా, హైదరాబాద్‌లో గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి మెక్‌డొనాల్డ్స్ ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ ని తమ రాష్ట్రంలో స్థాపించడానికి పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న తరుణంలో, మెక్‌డొనాల్డ్స్ తన పెట్టుబడులకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోవడం పట్ల తాను గర్వపడుతున్నానని ముఖ్యమంత్రి అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం అసెంబ్లీ ఛాంబర్‌లో మెక్‌డొనాల్డ్స్ చైర్మన్ మరియు సీఈఓ క్రిస్ కెంప్కెజెన్స్కి, కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. గ్లోబల్ సెంటర్ స్థాపనకు ప్రభుత్వం తరఫున పూర్తి మద్దతు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, మెక్‌డొనాల్డ్స్ తన ప్రపంచ కార్యాలయాన్ని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో పెట్టుబడి ఒప్పందంపై సంతకం చేసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల




శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. మెక్‌డొనాల్డ్స్ ప్రతినిధుల బృందంలో సీఈవో తో పాటు గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా చర్చల్లో ఉన్నారు.

# ఉద్యోగుల పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు లేవు : జితేందర్ సింగ్

న్యూఢిల్లీ : ఉద్యోగుల పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు ఏమీ లేవని కేంద్ర మంత్రి జిత్రేందర్‌సింగ్ బుధవారం వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు, సంస్థలు పదవీ విమరణ వయసులో మార్పులు చేయాలని కోరారా? అని లోక్‌సభలో అఢిగిన ప్రశ్నకు.. ఆయన జాతీయ మండలి (జాయింట్ కన్సల్టేటివ్ మెకానిజం) సిబ్బందివైపు నుంచి ఎలాంటి అధికారిక ప్రతిపాదన రాలేదన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు ఏమీ లేవని కేంద్ర మంత్రి సమాధానమిచ్చారు. కేంద్రం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల పదవీ విరమణ




వయస్సు వివరాలు, పదవీ విరమణ వయసు తేడాలకు కారణాలను వివరించాలని కోరగా.. ఈ విషయం రాష్ట్రాల పరిధిలో ఉంటుందని.. అలాంటి డేటా ఏదీ కేంద్రం వద్ద ఉండదని ఆయన చెప్పారు.

# ఇండియన్ రిచెస్ట్ (రూ.3400 కోట్లు) ఎమ్మెల్యే ఇతనే!- చంద్రబాబు నాయుడు, జగన్ ఆస్తులు ఎంతంటే?

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : దేశంలోనే అత్యంత ధనిక ఎమ్మెల్యేగా మహారాష్ట్రకు చెందిన భాజపా నేత పరాగ్ షా నిలిచారు. ముంబయిలోని ఘాట్కోపర్ తూర్పు నియోజకవర్గం నుంచి ఆయన ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎమ్మెల్యేల ఆర్థిక, నేర, రాజకీయ నేపథ్యానికి సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఎస్?) చేసిన విశ్లేషణలో ఈ విషయం వెల్లడైంది. భారతదేశంలోని అత్యంత సంపన్న ఎమ్మెల్యేల జాబితాలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రెండో స్థానంలో ఉన్నారు. ఆయన ఆస్తుల విలువ రూ.1413 కోట్లుగా ఏడీఆర్ పేర్కొంది. ఇక అత్యంత పేద ఎమ్మెల్యేగా బంగాల్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే నిర్మల్ కుమార్ ధారా నిలిచారు. ఆయన ఆస్తుల విలువ కేవలం రూ.1700 కావడం విశేషం.

ఈ లెక్కలు వాస్తవమేనా?

ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థులు దాఖలు చేసిన అఫిడవిట్లను ఏడీఆర్ పరిశీలించింది. దేశంలోని 28 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 4,092 ఎమ్మెల్యేల ఆర్థిక వివరాలను, వారిపై ఉన్న కేసులను విశ్లేషించింది. దస్త్రాలు సరిగ్గా స్కాన్ చేయకపోవడం వల్ల 24 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్లను పరిశీలించలేకపోయినట్లు ఏడీఆర్ పేర్కొంది. ప్రస్తుతం దేశంలోని ఏడు అసెంబ్లీ స్థానాలు ఖాళీగా ఉన్నాయని తెలిపింది.



వీరు కూడా వెరీ రిచ్!

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఆస్తుల విలువ రూ.931 కోట్లు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డి ఆస్తువ విలువ రూ.757 కోట్లు

ఏపీకి చెందిన టీడీపీ ఎమ్మెల్యే పి.నారాయణ ఆస్తుల విలువ రూ.824 కోట్లు

# వైయస్ఆర్ జిల్లా పేరు మారుస్తూ ఎపి కేబినెట్ నిర్ణయం

అమరావతి :పలనాడు జ్యోతి: వైఎస్ఆర్ జిల్లా పేరును వైయస్ఆర్ కడప జిల్లాగా పేరు మారుస్తూ ఎపి కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఇళ్లకు 200 యూనిట్ల వరకు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లుకు ఆమోదముద్ర వేశారు. రాజధాని అమరావతిలో భూ కేటాయింపులకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం లభించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపైనా కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. ఈ అంశంపై ఇటీవల రాజీవ్‌రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఆ నివేదికకు మంత్రివర్గం ఆమోదం



తెలిపింది. దీనితోపాటు కేబినెట్‌లో మరికొన్ని నిర్ణయాలు చేశారు. నంబూరులో వీవీఐటీయూకు ప్రైవేటు యూనివర్సిటీ హోదా కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. పలు సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పేరు ఇకపై తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి కార్యాలయంలో ముగ్గురు ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల పోస్టులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. బుడగజంగాలు, మరో కులాన్ని ఎస్సీల్లో చేర్చేందుకు తీర్మానం చేయాలని నిర్ణయించింది.

# పోసాని బెయిల్ పిటిషన్‌పై వాదనలు - తీర్పు 21కి వాయిదా

గుంటూరుపలనాడు జ్యోతి: సీఐడీ కోర్టులో వైసిపి నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తయ్యాయి. బుధవారం న్యాయస్థానం తీర్పునిస్తూ ఈనెల 21 కి వాయిదా వేసింది. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసుకు సంబంధించి పోసాని గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్ తదితరులపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలు ప్రదర్శించిన పోసానిపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ గతేడాది అక్టోబరు 9వ తేదీన సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో కోర్టు ఆదేశాల మేరకు సీఐడీ పోలీసులు ఆయన్ను గుంటూరు ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు విచారించారు. డీఎస్పీ లక్ష్మయ్య తదితరులు 32 ప్రశ్నలు అడగ్గా కొన్నింటికి స్పష్టమైన సమాధానాలిచ్చిన పోసాని.. మరికొన్ని ప్రశ్నలకు తెలియదని, గుర్తు లేదని చెప్పినట్లు సమాచారం.



# సిఇసి, ఇసిల నియామక చట్టం పిటిషన్‌లపై ఏప్రిల్‌లో విచారణ

న్యూఢిల్లీ : పలనాడు జ్యోతి: నూతన సిఇసి, ఇసిల నియమాక చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఏప్రిల్ 16న సుదీర్ఘ విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మౌఖిక సూచన మేరకు ఈ పిటిషన్‌ను ఏప్రిల్ మధ్య నాటికి జాబితా చేస్తున్నట్లు జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. సిఇసి, ఇసిల నియామకంలో కేంద్రానికి కీలక పాత్ర కల్పించేలా రూపొందించిన చట్టాన్ని సవాలు చేస్తూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్ (ఎడిఆర్) ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ కేసు ప్రజాస్వామ్య మూలాల్లోకి వెళుతుందని పిటిషనర్లు వాదించారు. ఈ కేసు తొలుత మార్చి 19న బెంచ్‌కు జాబితా చేసినప్పటికీ.. రోజువారీ విచారణలో చివరన ఉండటంతో ఈ నిర్ణయం తీసుకుంది. మార్చి 19న విచారణకు వచ్చే అవకాశం లేనందున తదుపరి విచారణ తేదీని వెల్లడించాల్సిందిగా ప్రశాంత్ భూషణ్ కోర్టును కోరారు. ఫిబ్రవరిలో కూడా ఇదే విధంగా ఈ కేసు విచారణ వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో తాను రాజ్యాంగ ధర్మాసనం ముందు మరో కేసు విచారణకు హాజరవుతున్నానని ఆ సమయంలో కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు.


ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
గురువారం.20.03.2025

# వైసీపీ పార్టీ నుంచి జనసేన పార్టీ జాయిన్ అయిన మహిళలు



సీతానగరం పలనాడు జ్యోతి మార్చి19 రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి (వైసీపీ) చెందిన పలువురు మహిళా నాయకులు జనసేన పార్టీలో చేరారు. వైసీపీ వార్డ్ మెంబర్ పిసిని భవాని, పిసిని చంద్రకళ, పిసిని శ్రీలక్ష్మి, వెండిమల పార్వతి, సందక వరలక్ష్మి, కొమర లక్ష్మి తదితరులు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యుడు బత్తుల బలరామకృష్ణ నేతృత్వంలో పార్టీలో చేరారు. జనసేన పార్టీ 'నా సేన కోసం నా వంతు' కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి వారికి కండువా వేసి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజానగరం నియోజకవర్గానికి ఫారెస్ట్ అకాడమీ - ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృషి ఫలితం



File No. 11/130/2025-FC
Government of India
Ministry of Environment, Forest and Climate Change
(Forest Conservation Division)
Indira Paryavaran Bhawan, Aliganj, Jor Bagh Road, New Delhi – 110003
Dated: February, 2025

To
The Addl. Chief Secretary (Forests), Government of Andhra Pradesh

Sub: Clarification whether infrastructure activities ancillary to Forest Management requires permission from the Central Government under Van (Sanrakshan Evam Samvardhan) Adhiniyam, 1980 – reg.

Sir,
I am directed to refer the PCCF & HoFF, Government of Andhra Pradesh's letter No. No. Rc. No.EFS02-15027/7/2024/FCA-3, dated 05.02.2025 on the subject noted above, seeking clarification on applicability of the provisions for the Van (Sanrakshan Evam Samvardhan) Adhiniyam, 1980 for upgradation and strengthening of Regional Forest Research Centre for imparting professional compulsory training to forest officers/staff.
In this connection, it is to inform that after examination of the matter in light of provisions of the Van (Sanrakshan Evam Samvardhan) Adhiniyam, 1980 and Guidelines issued thereunder, the clarification is given as under :
The Explanation given under section 2(1) of the Adhiniyam, inter-alia, provides that work relating to or ancillary to conservation, development, and management of forests and wildlife, such as infrastructure for the frontline forest staff will be considered as forestry activity. Therefore, infrastructure proposed in the forest area for conservation, development and management of forests and wildlife will not be considered as a non-forest purpose subject to following:
i. The proposed works will be implemented by the State Forest Department;
ii. The proposed facility will be used exclusively for the capacity building of the forest staff/officers for better conservation, development and management of forest and wildlife;
iii. Afforestation of trees, 10 times to the project affected trees, shall be undertaken by the State Forest Department in the suitable degraded forest land.
This issue with the approval of Competent Authority of the Ministry.
Digitally signed by CHARAN JEET SINGH Date: 17-03-2025 09:39:23
Yours faithfully, (Charan Jeet Singh) Scientist 'E'
Copy to:
1. PCCF & HoFF, State Forest Department, Government of Andhra Pradesh



Deputy CMO, Andhra Pradesh
@APDeputyCMO

I extend my heartfelt gratitude to Hon'ble Prime Minister Shri @narendramodi Ji, Hon'ble Union Minister of Environment, Forest and Climate Change Shri @byadavbjp Ji, and Hon'ble Chief Minister of Andhra Pradesh Shri @ncbn Garu for their unwavering support in the establishment of the Forest Academy within the Diwancheruvu, Rajanagaram constituency.

This significant initiative, backed by the Ministry of Environment, Forest and Climate Change (MoEFCC), will enhance capacity building for frontline staff and strengthen forest and wildlife conservation efforts in Andhra Pradesh. Their visionary leadership continues to drive sustainable development and conservation in our state.

-@PawanKalyan



పాలనాడు జ్యోతి సీతానగరం మార్చి 19 రాజానగరం నియోజకవర్గంలో మరో అభివృద్ధి ప్రయోజనం కార్యరూపం దాల్చింది. దివాన్ చెరువు వద్ద ఫారెస్ట్ అకాడమీ మంజూరు కావడం జిల్లాలో హర్షం నింపింది. కేవలం 10 నెలల వ్యవధిలోనే ఈ ప్రాజెక్టును సాధించడంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కీలకపాత్ర పోషించారు. ఈ ఫారెస్ట్ అకాడమీ మంజూరుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా అటవీ శాఖలో శిక్షణ పొందే విద్యార్థులు, పరిశోధకులకు పెద్దసంఖ్యలో ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాజానగరం అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలిచిన ఈ ప్రాజెక్టు త్వరలోనే నిర్మాణం ప్రారంభించనుంది.

# సినీనటుడు మోహన్ బాబు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన అల్లవరం మండలం జనసేన నాయకులు వంగా దొరయ్య నాయుడు



అల్లవరం మండలం యెంట్రుకోన పల్నాడు జ్యోతి న్యూస్ 19.03. 2025 ప్రముఖ సినీనటుడు మోహన్ బాబు పుట్టినరోజు సందర్భంగా అల్లవరం మండలం యెంట్రుకోన గ్రామానికి చెందిన అల్లవరం మండలం జనసేన నాయకులు వంగా దొరయ్య నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాచవరం గ్రామానికి చెందిన అరిగెల రాము, తోట బాబీ, దాసం నాని ఈరోజు తిరుపతిలో మోహన్ బాబు గారి గెస్ట్ హౌస్ నందు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని వారికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

# జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సుబ్బరాజు - దేవాదుల



అమలాపురం పలనాడు జ్యోతి మార్చ్ 19: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతి వృత్తుల సంక్షేమ సేవా సంఘం కార్యాలయంలోజిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతి వృత్తుల సంఘానికి ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెందిన జిల్లా కార్యవర్గ సభ్యుడుగా కర్రి వీర వెంకట సుబ్బరాజును నియమించడం జరిగింది,ఈ పదవి ఇచ్చినందుకుజిల్లా అధ్యక్షలుదేవాదుల సూర్యనారాయణ మూర్తికి కృతజ్ఞతలుతెలియజేశారు, ఈ సందర్భంగా కర్రి వీరవెంకటసుబ్బరాజు మాట్లాడుతూ కార్పెంటర్ సమస్యల మీద రాజీలేని పోరాటం చేస్తానని, జిల్లాలో పూర్తిస్థాయి సంఘకమిటీలకు పూర్తి న్యాయంచేస్తానని, నాకుఇచ్చిన పదవికి పూర్తిన్యాయం చేకూరుస్తానని తెలిపారు, ఈపదవి రావడంపట్ల మట్టపర్తి రామకృష్ణ, కొనుకు వెంకటేశ్వరరావు, దంగేటి రామకృష్ణ, పితానిబేబీరావు,టి మల్లేశ్వరరావు, యండమూరి శ్రీనివాస్, అభినందనలు తెలిపారు.

# బిల్డింగులు ఆనుకుని అత్యంత ప్రమాదకరంగా 11 కేవీ వైర్లు

### భయందోళనకు గురవుతున్న నివాసం ఉంటున్న ప్రజలు.....
### మాకు మా కుటుంబం లుకు ఏ ప్రాణ హని జరిగిన ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ బాధ్యత వహించాలి






అల్లవరం మండలం యెంట్రుకోన 19 03 2025 పల్నాడు జ్యోతి న్యూస్ యెంట్రుకోన మెయిన్ రోడ్డు ఆనుకుని తిక్కిరెడ్డి బూర్య / సత్యనారాయణ ఇంటికి అటు ఇటు సుమారు 60 మంది జనాభా 10 ఇళ్లలో నివాసం చేయుచున్నారు. సదరు నివాసములు ఆనుకుని అత్యంత ప్రమాదమైన 11 కెవి వైర్లు ఇండ్లకు తగులుతూ ఉన్నందున పిల్లలు పెద్దలు మహిళలు దాబా పైన నిత్యవసరం నిమిత్తం వాడుతూ ఉందురు. ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందో భయాందోళనకు గుర్తై అల్లవరం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఎన్నిసార్లు తెలియజేసిన పట్టించుకోవడం లేదు. మాకు మా పిల్లలకు ఏ ప్రాణా హాని జరిగిన ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ బాధ్యత వహించాలి అని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి తెలియ జేయుచున్నాము కంప్లైంట్ దారులు టి.బూరియ్యకాకిలేటి నాగు టి.రాము కాకిలేటి భూషణం టి లక్ష్మణ్ తదితరులు

# ఎస్సీ వర్గీకరణ ఆమోదం పై హర్షం..



క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 19.అసెంబ్లీ సమావేశంలోఎస్సీ వర్గీకరణను మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల పెరికపాడు టిడిపి యువ నాయకులు జడ సుబ్బు హర్షం వ్యక్తం చేశారు. క్రోసూరు మండలం పెరికపాడు మాదిగ కాలనీ దగ్గర మురికిపూడి ఇశ్రాయేలు నివాసం వద్ద టీడీపీ నాయకుల సమావేశంలో సుబ్బుమాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్గీకరణకు మద్దతు తెలిపి దళిత పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ చేసి చంద్రబాబు నాయుడు తన నిజాయితీ నిరూపించుకున్నారు.ఎస్సీ వర్గీకరణతోనే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు.మాదిగ లలో ఉన్న 59 వర్గాలకు సమాన అవకాశాలు వస్తాయని అన్నారు.పెరికపాడు గ్రామంలో మాదిగల తరుపున కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు మంద రాజు , సిద్దెల దిలీప్ కుమార్,మురికి ఇశ్రాయేలు,జడ రామారావు, నందిపాటి ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# యానాం లిక్కర్ అమ్మకాలు నిర్వహిస్తున్న ఇద్దరు ముద్దాయి లు బైండోవర్




అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 19 : అయినవిల్లి మండలంలో యానాం లిక్కర్ అమ్మకాలు నిర్వహిస్తూ పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలు అయిన 1). గుద్దటి రాము, గేదెలంక గ్రామము 2). గుద్దటి దుర్గ ప్రసాద్, గేదెలంక గ్రామము అను ఇద్దరు వ్యక్తులను అయినవిల్లి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచి సెక్షన్ 129 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం బైండోవర్ చేసినట్లుగా అమలాపురం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి టి వి వి సత్యనారాయణ తెలిపారు. బెల్ట్ షాపు నిర్వాహకులకు తాసిల్దార్ వారు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు షూరిటీ విధించినట్లు తెలిపారు.సారా వ్యతిరిక కార్యక్రమములో భాగం అయినా నవోదయం 2. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సారా గ్రామలు ఆయన 1).కామనగరువు

2).తాండవపల్లి

3). రంగాపురం

4).వన్నె చింతలపూడి 5)అంబాజీపేట

గ్రామాలలో నాటు సారా రహిత పోస్టర్లను,బ్యానర్ లను గ్రామపంచాయతీలలో అతికించడం జరిగిందని ఒక ప్రకటన లో తెలిపారు.

# ఉగాదికి మండల స్థాయి కవితల పోటీలు

ఆలమూరు (కోనసీమ) : పలనాడు జ్యోతి:ఉగాది సందర్భంగా శ్రీమతి అంగర లక్ష్మి కాంతం ఎడ్యుకేషనల్ సొసైటీ వారి బాలమందిరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉగాది కవితల పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు కళష్ణశ్రీ, అధ్యక్షులు అంగర శ్రీనివాస్ లు సంయుక్త ప్రకటనలో తెలిపారు. బుధవారం వారు సంధిపూడిలో మీడియాతో మాట్లాడుతూ విశ్వావసు-విశ్వశాంతి అనే అంశంపై ఈ కవితల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలో పాల్గని తొలి మూడు స్థానాలలో విజేతలైన కవులు, రచయితలను ఉగాది నాడు సంధిపూడి లో జరిగే ఉగాది ఉత్సవాలలో సత్కరిస్తామన్నారు. మండలానికి చెందిన కవులు తమ కవితలను ఈనెల 27 వతేదీలోగా కింది వాట్సాప్ నెంబరుకు పంపించాలని కోరారు. హై స్కూల్ స్థాయి నుంచి ఏ వయసు వారైనా ఈ పోటీలో పాల్గొనవచ్చని కవిత, పద్యం, గేయం ఈ మూడు ప్రక్రియల్లో తమ కవితలు పంపవచ్చన్నారు. ఏ ఫోర్ సైజ్ తెల్ల కాగితం పైన స్పష్టంగా (ఒక వైపున మాత్రమే) రాసి కవితలు పంపించాలని, ఒకరు ఒక కవిత మాత్రమే పంపాలని, కవితతో పాటు హామీ పత్రం తప్పక జతపరచి పంపాలని కోరారు. మంచి కవితలుగా ఎంపికైన మరో పది కవితలను కవి సమ్మేళనంలో కవితా గానం చేయవచ్చు అన్నారు. కవిత/పద్యం/గేయం ఈ మూడు ప్రక్రియల్లో విశ్వశాంతి అంశంపై మాత్రమే రాయాలన్నారు. కవితలు 9963163136 అనే నంబర్ కు పంపాలని తెలిపారు.

# 21న పిఠాపురం కు సిపిఐ రాష్ట్ర నేత కే రామకృష్ణ రాక

### పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు సిపిఐ పోరాటం ఆగదు
### పాత్రికేయ మిత్రులకు పిఠాపురం లో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి
### ప్రెస్ మీట్ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు







పిఠాపురం పలనాడు జ్యోతి మార్చ్ 19 : గ్రామీణ ప్రాంతాల అర్హులైన పేదలకు మూడు సెంట్లు భూమి దక్కేవరకు సిపిఐ పోరాటం ఆగదని అందులో భాగంగా ఈనెల 21 సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద జరిగే ధర్నాకు వస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు బుధవారం ఉదయం స్థానిక సూర్యరాయ గ్రంథాలయంలో విలేకరుల సమావేశం జరిగింది మధు మాట్లాడుతూ యు కొత్తపల్లి మండలం కొమరగిరి పేజ్ టూ లో 72 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని దీనిని కొంతమంది భూకబ్జాదారులు 31 ఎకరాలను అక్రమంగా సాగు చేస్తున్నారని మరో 41 ఎకరాలు కబ్జా చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన విమర్శించారు . ఈ ప్రభుత్వ భూములను కాపాడవలసిన రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు ఉప్పాడ కొత్తపల్లి మండలంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజల వద్ద నుండి అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాల దరఖాస్తులు వ్రాసామని వారందరూ దరఖాస్తు తీసుకుని ఈ నెల 21 న శుక్రవారం ఉదయం 10 గంటలకు కొమరగిరి జంక్షన్ కు చేరుకోవాలని అక్కడి నుండి ర్యాలీగా యు కొత్తపల్లి ఎమ్మార్వో ఆఫీస్ కు చేరుకుంటామని అక్కడ దరఖాస్తులు ఎమ్మార్వో కు ఇస్తామని మధు తెలిపారు ఈ ఆందోళన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి కోటేశ్వరరావు హాజరవుతున్నారని ఆయన తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం అ భూమిలో పేదలందరికీ మూడు సెంట్లు భూమి తక్షణమే ఇచ్చి ఐదు లక్షల రూపాయల రుణ సాయంతో ఇల్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బాడకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శాఖ రామకృష్ణ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరపు అప్పలరాజు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ ఏ భవాని తదితరులు పాల్గొన్నారు

# మృత్యువుతో పోరాడి అసువులు బాసిన అంగన్వాడి టీచర్ శ్రీవాణి

### గత సోమవారం విజయవాడలో శ్రీవాణికి బ్రెయిన్ స్ట్రోక్
### 10 రోజులుగా విజయవాడ, తిరుపతిలో వెంటిలేటర్ పై చికిత్స
### బుధవారం తిరుపతిలో చికిత్స పొందుతూ మృతి



పిచ్చాటూరు పలనాడు జ్యోతి : పిచ్చాటూరు అంగన్వాడి టీచర్ శ్రీవాణి మృత్యువుతో పోరాడి బుధవారం అసువులు బాసింది.

వివరాలు ఇలా.. ఈ నెల 10న సోమవారం రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు విజయవాడ లో ధర్నా నిమిత్తం వెళ్లిన శ్రీవాణి బ్రెయిన్ స్ట్రోక్ కు గుర్తై కోమా లోకి చేరుకొని ఆసుపత్రి పాలైన సంఘటన తెలిసిందే. ఈ క్రమంలో కొన్నాళు విజయవాడ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది తదనంతరం తిరుపతి స్విమ్స్ కు తరలించి చికిత్స చేస్తూ వచ్చారు. విషయ తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్వయంగా విజయవాడ లోని శ్రీవాణి చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, ఆమెకు మెరుగైన చికిత్స అందించాలని ఏకంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ద్వారా డాక్టర్ లకు ఫోన్ చేయించారు. అయితే గత పది రోజులుగా శ్రీవాణి శరీరం వైద్యానికి స్పందించక పోవడంతో పాటు బుధవారం ఆమె తుది శ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

ఆమె మృతికి ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

ఎప్పుడు చురుగ్గా ఉండే శ్రీవాణి మృతి పట్ల ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దాదాపు 10 రోజుల పాటు ఆమె మృత్యువుతో పోరాడి ఓడిపోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఎమ్మెల్యే అన్నారు. ఆమెకు ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. శ్రీవాణి భర్త లక్ష్మిపతి రాజు(చిన్న)తో పాటు ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. శ్రీవాణి అంగన్వాడి టీచర్ ఉద్యోగంతో పాటు స్థానికంగా ఉన్న చుట్టుప్రక్కల గ్రామాల్లో చిన్న పిల్లలకు రాత్రి వేళల్లో పండరి భజన నేర్పడం అలవాటుగా ఉండేది. ఈ నేపథ్యంలో శ్రీవాణి హఠాన్మరణం పట్ల ఆమె వద్ద భజన నేర్చుకున్న చిన్నారులు, తల్లిదండ్రులు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే అంగన్వాడికి తోటి టీచర్లు, హెల్పర్లు, అధికారులు శ్రీవారి మృతికి సంతాపాన్ని తెలిపారు.

# డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ కు కుర్రా కోటి సూర్యమ్మ స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం



ఒంగోలు :పలనాడు జ్యోతి: ప్రకాశం జిల్లాకు చెందిన సాహితీవేత్త కవి విమర్శకులు మార్కాపురం శ్రీ సాధన సాహితీ వేదిక కన్వీనర్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ శాస్త్రి కి 2025 ఉగాది సందర్భంగా కుర్రా కోటిసూర్యమ్మ స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు బుధవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ మాతృమూర్తి పేరిట రాష్ట్రస్థాయిలో సాహిత్య సాంస్కృతిక రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రతిభావంతులకు రెండు దశాబ్దాలకు పైగా ప్రతి సంవత్సరం అందిస్తున్న ఈ విశిష్ట పురస్కారానికి ఈ సంవత్సరానికి డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ శాస్త్రి ని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ప్రబంధ పరమేశ్వరుడు ఎర్రన జీవించిన గుడ్లూరులో పుట్టిన డాక్టర్ మధుసూదన్ తెలుగు సంస్కృత సాహిత్యాలలో పట్టు సంపాదించి వందలాది విమర్శనావ్యాసాలు, కవితలు, అంతర్జాతీయ పరిశోధన సంచికలలో విశిష్ట వ్యాసాలు రచించారని, మార్కాపురంలో శ్రీ సాధన సాహిత్య వేదిక నెలకొల్పి అక్కడి నెలనెలా వెన్నెలను పునరుద్ధరించడం ద్వారా 60 పై చిలుకు సాహిత్య సదస్సులు నిర్వహించారని, విద్యారంగంలో 25 సంవత్సరాలు డిగ్రీ కళాశాల ప్రాచార్యులుగా తనదైన శైలిలో పని చేస్తూ వేలాది మందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దారని, వారి విస్తృత సేవలకు గుర్తింపుగా ఈ విశ్వావసు నామ తెలుగు ఉగాది సందర్భంగా ఈ జీవిత సాఫల్య పురస్కారం అందిస్తున్నామని అవార్డు ఫౌండేషన్ కమిటీ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు తెలిపారు. ఒంగోలులోని కాపు కళ్యాణ మండపం నందు ఈనెల 29వ తేదీ శనివారం ఉదయం జరుగనున్న శ్రీకృష్ణదేవరాయ ఉగాది కవితా మహోత్సవంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయనున్నట్లు ప్రసాద్ బాబు వెల్లడించారు.

# ట్రాఫిక్ రూల్స్ అవగాహన సదస్సు

కడప అర్బన్ : జిల్లా ప్రభుత్వ పెన్షన్ భవనం లో బుధవారం ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ సిఐ జావిద్ హాజరయ్యారు. పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు, రాయల్ రషీద్ సంఘ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరిముల్లా ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన ఫ్లెక్సీ బ్యానర్ను విడుదల చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లిదండ్రి వారి పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని కోరారు.

పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధం...
తెలుగు దినపత్రిక
RNI. No. APTEL/2023/86199
గురువారం.20.03.2025

# ఒంగోలు ఎంపీ మాగుంటను పరామర్శించిన కొండ్రెడ్డి



నెల్లూరు హనుమాన్ జ్యోతి మార్చి 19 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ని నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి బుధవారం నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఒంగోలు ఎంపీ మాగుంట ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్నేహపూర్వకంగా విజయ డెయిరి చైర్మన్ కొండ్రేడ్డి కలసి ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ని పరామర్శించినవారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏంబేటి ఏసునాయుడు, వైవిరెడ్డి, శ్రీధర్ బాబు ఉన్నారు.

# మార్చి 23న నిరుద్యోగ యువతకు జాబు మేళ



పలనాడు జ్యోతి పిడుగురాళ్ల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో గురజాల నియోజకవర్గం ప్రజానీకానికి సదుద్దేశంతో అర్వత్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ది.23-3-2025 న ఆదివారం మెగా జాబు మేళ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 10 నుంచి 15 కంపెనీలు పాల్గొంటాయి. అర్హత 10వ తరగతి ఆ పైన చదువుకున్న యువతీ, యువకులు విద్యా అర్హత కలిగిన వారు అర్హులు. ఇందుకుగాను గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండల పరిధిలోని టి.ఎస్ రెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిరంతరం మీకోసం మీ.. అర్వత్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ కంపెనీవారు యువతకు ఉద్యోగ అవకాశాలు ఎంతగానో ఉపయోగపడుతుందని కళాశాల డైరెక్టర్ ఎలమందరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ప్రస్తుత, పూర్వ విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని కోరుతున్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో ఏర్పాటు చేయాలనీ కంపెనీ డైరెక్టర్ ఎలగాల కృష్ణంరాజు ఆశిస్తున్నారు. జాబు మేళ నిర్వహించు స్థలం : ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదురు గల వివేకానంద పబ్లిక్ స్కూల్ నందు పిడుగురాళ్ల ఫోన్ నెంబర్ 91-7075236238

# కళ్ళం టౌన్షిప్ బాలాజీ టవర్స్ గ్యాస్ లీక్ రూ.15,000 నష్టం




పలనాడు జ్యోతి పిడుగురాళ్ల పిడుగురాళ్ల పట్టణంలోని కళ్ళం టౌన్షిప్ లో ఉన్న బాలాజీ టవర్స్ లో ఫ్లాట్ నెంబర్ 201 లో గ్యాస్ లీక్ ఇంటిలో వారు బయటికి వెళ్ళేటప్పుడు గ్యాస్ ఆఫ్ చేయకుండా వెళ్ళటంతో లీకై మంటలు, అపార్ట్మెంట్లో ఉన్నవారికి గ్యాస్ వాసన రావడంతో గమనించిన పక్క వారు, వెంటనే ఫైర్ స్టేషన్ కు సమాచారం అందజేయగా, ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్ తో వచ్చి మంటలు చల్లార్చడం జరిగిందని తెలిపారు. గ్యాస్ లీక్ వల్ల రూ.15,000 నష్టం జరిగిందని ఫైర్ సిబ్బంది తెలిపారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : ఆర్డిఒ




యలమంచిలి :పలనాడు జ్యోతి: మానవాళి మనుగడకు ఎంతో ప్రయోజనం చేకూర్చే మొక్కలను ప్రతి ఒక్కరూ నాటాలని నరసాపురం ఆర్డిఒ దాసిరాజు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్రలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆర్డిఒ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రకృతి ఆహ్లాదాన్ని పంచడమే కాకుండా వీటి ద్వారా ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉన్నాయని, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి ఇంటికొక మొక్క నాటే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గ్రంధి పవన్కుమార్, కార్యాలయ సిబ్బంది, విఆర్లు పాల్గొన్నారు.

# వై సుబ్బారెడ్డిని పరామర్శించిన నల్లపురెడ్డి -వీరిచలపతి



కోవూరు (పలనాడు జ్యోతి) మార్చి 19 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ మృతి చెందడంతో, ఒంగోలు, సోమవప్పాడు లోని ఆయన స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసినలి కోవూరు మాజీ మంత్రివర్యులు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మరియు డీసీఎంస్ మాజీ ఛైర్మన్ నెల్లూరు జిల్లా వైసిపి అధికార ప్రతినిధివీరి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు

# కుష్టి వ్యాధి నిర్ధారణకు పాజిటివ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు.



కొల్లిపర పలనాడు జ్యోతి,: కొల్లిపర మండలం సిరిపురం లోని అంబడెంట్ హాస్పిటల్లో ఉచిత కుష్టి వ్యాధి నిర్ధారణ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ల్యాబ్ ద్వారా కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్నవారికి ఉచితంగా నిర్ధారణ పరీక్షలు చేసి తగిన సూచనలు చేయడం జరుగుతుందని నిర్వాహకులు పాముల రవి కుమారి, రీఛార్డ్, అనూష, డాక్టర్ శ్యామ్, తెలిపారు.

# ధర తగ్గించి ధాన్యం కొనుగోలు చేసే వారిపై చర్యలు



నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 19 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు లో కచ్చితంగా రైతుకు కనీస మద్దతు ధర చెల్లించాల్సిందే నెమ్ము, తరుగుల పేరుతో వేధించినా ఊరుకోం రైతుకు అన్యాయం జరిగితే ఉపేక్షించే ప్రసక్తే లేదు అమరావతిలో నిర్వహించిన సమీక్షలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ నిర్ణయం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తామని చెప్పిన కలెక్టర్ ఆనంద్ రైతు కుటుంబసభ్యుల ఫొటో లేకుండానే కొనుగోలు ప్రక్రియ తక్కువ ధర చెల్లించినా, తరుగు, నెమ్ము పేరుతో ఎక్కువ ధాన్యం తీసుకున్నా పోలీసులకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచన దళారులతో పాటు సంబంధిత రైసుమిల్లర్లపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసిన కలెక్టర్ రైతులకు ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తేవాలని సూచన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, నాదెండ్ల మనోహర్, ఆనం రామనారాయణ రెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావ్యా కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ పాల్గొన్నారు

# దొంగతనం కేసులో మరో ముద్దాయి అరెస్ట్



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట :మార్చి 19: ఆచంట మండలం వల్లూరులో ఈనెల 2న జరిగిన దొంగతనం కేసులో మరో ముద్దాయి ఎడ్ల వెంకటేశ్ ను బుధవారం అరెస్ట్ చేసినట్లు పెనుగొండ సీఐరాయుడువిజయకుమార్ తెలిపారు. వల్లూరులో వడ్లమన్నాటి వెంకటలక్ష్మి ఇంట్లో చొరబడి కత్తితో బెదిరించి సుమారు రూ.9 లక్షలు విలువైన బంగారు ఆభరణాలు దోచుకుని వెళ్లిపోయారు. ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేయగా. రాజమండ్రిలో వెంకటేశ్ ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# 31 తో టెండర్ కాలం పూర్తి అధికారుల చర్యలు శూన్యం





అమరావతి పలనాడు జ్యోతి: టెండర్ల కాలం పూర్తయ్య సమయం ఆసన్నమైనప్పటికీ అనుమతులు లేని చోట పడవ ప్రయాణం కొనసాగుతూనే ఉందని స్థానిక ప్రజలు తెలిపారు. మండల పరిధిలోని ధరణికోట పరిసర ప్రాంతాల్లో పడవ తిప్పుకునేందుకు జడ్పీలో 76 వేలకు టెండర్ పాడి, నేడు అందుకు విరుద్ధంగా పాత దారున్ని పక్కనపెట్టి అమరావతి నుంచి చెవిటికలు వైపుకు అనుమతులు లేకుండా పడవ ప్రయాణం సాగిస్తున్నారని ప్రజలన్నారు. ఎంపీడీవో తాసిల్దారు సిఐలు పరిశీలించినప్పటికీ చర్యలు శూన్యమని మార్చి 31 తో టెండర్ కూడా పూర్తవుతుందని వారన్నారు. అనుమతులు లేకుండా లైసెన్స్ లేకుండా సరైన ప్రదేశంలో కాకుండా పడవ తిప్పే వారిపై చర్యలు తీసుకోలేని అధికారులపై ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్యుల నియామకం చేపట్టాలి

## -నేను సైతం టీం వ్యవస్థాపకులు విష్ణుమూర్తి



కొత్తపేట పలనాడు జ్యోతి మార్చి19:అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలంలో ఉన్న కొత్తపేట గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత చాలా సంవత్సరాలనుండి కొంతమంది వైద్యులు లేని విషయం అందరికీ తెలిసిందే.వారిలో ముఖ్యంగా చిన్న పిల్లల వైద్యుల యొక్క అవసరం చాలా ఎక్కువగా ఉంది. పుట్టిన పిల్లలు అనారోగ్యాల భారిన పడకుండా ఏ ఒక్క నవజాతి శిశువుకు కూడా ఎలాంటి ప్రాణ హాని జరగకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని నేను సైతం అంటూ ఎన్నో సంవత్సరాలనుండి పోరాటం చేస్తూనే ఉన్నాం.వచ్చిన ప్రతీ ప్రజా ప్రతినిధి కూడా తమ పదవులు కోసం తప్ప ప్రజల కోసం ప్రజల క్షేమం కోసం రాలేదు అన్నది కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది.ఇక కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా కొత్తపేట ఆసుపత్రిపై కనికరం చూపించని కారణంగా నేను సైతం అంటూ ముందుగా చిన్న పిల్లల వైద్యున్ని వేయవలిసి భాధ్యత చాలా ఉంది అని ఫిర్యాదు చేయడం జరిగింది.దానికి స్పందించిన కొత్తపేట ఆసుపత్రి మేనేజ్మెంట్ వారు పై వైద్య అధికారులకు వారి తరుపున కూడా చిన్న పిల్లల వైద్యులను నియమించమని వినతిపత్రం పంపించారు.మిగతా వైద్యులను నియమించే వరకూ పోరాటం ఆపేది లేదని టిం సభ్యులు విష్ణమూర్తి స్పష్టం చేశారు. సోమవారం మరో 15 పిర్యాదు లు చిన్న పిల్లల వైద్యులు కావాలని నేరుగా జిల్లా కలెక్టర్కి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అలాగే కొత్తపేట నియోజకవర్గం లో ప్రతీ ఒక్కరూ నేను సైతం అంటూ ముందుకు రావాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణ వెంటనే నిలిపివేయాలి



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట :మార్చి 19: ఎస్సి వర్గీకరణ కు అనుకూలంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం బిల్లు తీసుకురావాడన్ని వ్యతిరేకిస్తూఆచంట పెదపేట లో అంబెడ్కర్ విగ్రహం వద్ద మాల సంఘాల జెఏసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంనిర్వహించారు,మాల సంఘాల నాయకులు అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం మాలమహానాడు సీనియర్ నేతలు బీరా మధు, సుంకర సీతారామ్, కోట వెంకటేశ్వర రావు.. మాట్లాడుతూచంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ప్రతిసారీ మాల మాదిగ ల మధ్య వర్గీకరణ చిచ్చుపెట్టిపబ్బంగడుపుతున్నారని ఆరోపించారు, కేవలం రాజకీయ లబ్ది కోసమె చంద్రబాబు ఎస్సి వర్గీకరణ అంశాన్ని లేవనెత్తారని అన్నారు, రాష్ట్రం లోమాలలపై కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపుచర్యలకుపాల్పడుదుందని అన్నారు,ఎస్సి వర్గీకరణ విషయం లోకూటమి ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, భవిష్యత్తు లో ఆచంట మండల స్థాయిలో మాల సంఘాల జెఏసి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు, ఈ నిరసన కార్యక్రమం లో మాల మహానాడు నాయకులు ఉల్లం రామానుజం, దబ్బా ప్రకాష్, అంద్రు లక్ష్మణ్ నక్కా ప్రియా, మట్టా చంటి, కారేం చినబాబు,పారుపల్లి సురేష్,బొంతు శ్రీను,పుచ్చకాయల నాగార్జున, మెండే శ్రీను, తరపట్ల శ్రీను, జల్లి అంద్రియ్య, నెలపాటి రమణ, కోట గిరిధర్, డోల్లా ప్రసాద్, బద్దె ఇశ్రాయేలు రాజు తదితరులు పాల్గున్నారు,

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్

-బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడంపై హర్షం వ్యక్తం చేసిన జైపాల్
-కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే తప్పక నిలబెట్టుకుంటుంది
-అసెంబ్లీలో చట్టబద్ధత చేసి కేంద్రానికి పంపిస్తున్న కాంగ్రెస్



శేరిలింగంపల్లి (మార్చ్ 19)పల్నాడు జ్యోతి శేరిలింగంపల్లి/బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఏదైతే ఇచ్చిందో అదే విధంగా నిండు అసెంబ్లీలో చట్టం చేసి మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని మరోసారి నిరూపితం అయింది అని తెలియజేశారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అనేకమంది బీసీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు కార్పొరేటర్లు కౌన్సిలర్లు కానుండడం నిజంగా శుభసూచకం. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కన్వీనర్ సూర్య రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# దూరవిద్య కోర్సుల ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ



కడప.పలనాడు జ్యోతి: యోగి వేమన యూనివర్సిటీ సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ద్వారా పలు కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ ప్రొఫెసర్ కె.కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మతో కలిసి మాట్లాడుతూ వైవీయూ గుర్తింపునిచ్చిన అధ్య యన కేంద్రాల్లో ఎంఎ ఎకనామిక్స్, ఇంగ్లీష్, హిస్టరీ, జర్నలిజం, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, తెలుగు, ఎంకామ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయ న్నారు. బ్యాచిలర్ డిగ్రీలో ఎకనామిక్స్ చదివిన వారికి మాత్రమే ఎంఎ ఎకనామిక్స్లో ప్రవేశాలు ఉంటాయని తెలిపారు. బీకాం, బిబిఎ, బిబిఎం డిగ్రీ చేసిన వారు మాత్రమే ఎంకామ్లో ప్రవేశాలకు అర్హులన్నారు. మిగి లిన అన్ని కోర్సులకు ఏదేని డిగ్రీ పాసైతే చాలన్నారు. ఈ ఏడాది నూత నంగా బ్యాచిలర్ ఆఫ్ ఫైనార్ట్స్ మ్యూజిక్ నాలుగేళ్ల డిగ్రీ కోర్సును ప్రారంభిం చామన్నారు. ఈ కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియట్, సమాన అర్హత గల వారు ప్రవేశానికి అర్హులన్నారు. సర్టిఫికెట్ అండ్ డిప్లమా కోర్సులలో సైకాలజీ- కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్, లాజిస్టిక్ అండ్ సప్లై చైన్ మేనేజ్మెంట్, ట్రావెల్ అండ్ టూరిజం మేనేజ్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ అండ్ మిషన్ లెర్నింగ్, బిగ్ డేటా అనాలసిస్ కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను పరామర్శించిన పీతాని



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట: మార్చి 19: ఇటీవల ఢిల్లీలో కారు ప్రమాదంలో స్వల్ప గాయాలకు గురైన కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మను భీమవరంలో ఆయన స్వగృహములో బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పరామర్శించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీనివాస వర్మ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

# బాపట్ల జిల్లా కలెక్టర్ ఔదార్యం



పలనాడు జ్యోతి, బాపట్ల జిల్లా బ్యూరో ఇన్ ఛార్జ్, మార్చి 19 ఓ నిరుపేద కుటుంబానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చేయూతనందించారు. కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన దోమతోటి సందీప్ అనే యువకుడు ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ గత కొంతకాలం క్రితం విద్యుత్ స్తంభంపై విద్యుత్ షాక్ కు గురయ్యారు. సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఇటీవల మృతుని తల్లి ప్రజా విజ్ఞప్తుల వేదికలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. చలించి పోయిన జిల్లా కలెక్టర్ ఇరువురి అధికారులను విచారణకు ఆదేశించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు దయనీయంగా ఉండడం, కుటుంబానికి జీవనోపాధి లేక ఇబ్బంధులు పడటంతో ఎలాగైనా ఆ కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మృతుని సోదరుడు దోమతోటి సునీల్ కుమార్ కు పొరుగు సేవల పద్ధతిలో ఉద్యోగాన్ని కల్పించి ఆ కుటుంబానికి అండచూపారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కమాటీగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. తక్షణమే ఆ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ స్వయంగా సునీల్ కుమార్ కు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజదిబోరా, తదితరులు పాల్గొన్నారు.

# యెంట్రుకోన గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాస్ పత్రిక వివరణ

అల్లవరం మండలం యెంట్రుకోన పల్నాడు జ్యోతి న్యూస్ 19.03.2025 వాసర్ల సత్యనారాయణ S/o మహాలక్ష్మి జిల్లా కలెక్టర్ గార్కి పిర్యాదు చేసిన వార్త అవాస్తామని నేను యెంట్రుకోన గ్రామ సర్పంచ్ గా తెలియజేయుచున్నాను. నేను పత్రిక విలేకరిను కాదు. కేవలం నా యొక్క గ్రామ అభిరుద్ధి సంబందించిన అల్లవరం మండలం పల్నాడు జ్యోతి విలేకరి వంగా దొరయ్య నాయుడు వార్తలు పెట్టడం తప్ప. పత్రిక విలేకరి గా నాకు ఏవిధమైన సంబంధం లేదు. పల్నాడు జ్యోతి పత్రిక వంగా దొరయ్య నాయుడు s/o చక్రపాణి నాయుడు అని తెలియపరుచు కొనుచున్నాను.

# విద్యుత్ స్టేషన్ కు అప్రోచ్ రోడ్డు పరిశీలన



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: మార్చి 19: పెనుగొండలోని 133 కెవి విద్యుత్ స్టేషను ఆచంట శాసనసభ్యుడు పితానీ సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. గతంలో ఉన్న ఈ విద్యుత్ స్టేషన్ కు అప్రోచ్ రోడ్డు మూసివేయడంతో స్థానికులు, విద్యుత్ శాఖ అధికారులు ఎమ్మెల్యే పితాని దృష్టికి తీసుకువెళ్లగా ఆయన బుధవారం అప్రోచ్ రహదారిని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తారని ఆయన హామీ ఇచ్చారు. పెనుగొండ సర్పంచ్ నక్క శ్యామల సోని శాస్త్రి, ఏడిఈ. రామకృష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జూన్ నెలాఖరుకు 213 గృహాల నిర్మాణమే లక్ష్యం

పాలకోడేరు :పలనాడు జ్యోతి: జూన్ నెలాఖరు నాటికి మండలంలో 213 గృహ నిర్మాణాలు పూర్తి చేయడమే లక్ష్యంగా తీసుకున్నట్లు పాలకోడేరు హౌసింగ్ ఎఇ బివి.నరసింహారావు తెలిపారు. ఇప్పటికే గృహ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు అన్ని విధాలా చర్యలు చేపట్టామన్నారు. ముఖ్యంగా ప్రతి లబ్ధిదారుడూ గృహం నిర్మించుకునే విధంగా వారికి అవగాహన కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రజాశక్తి నిర్వహించిన చిట్‌చాట్‌లో హౌసింగ్ ఎఇ నరసింహారావు వివరాలు వెల్లడించారు.ప్రశ్న : మండలంలో 213 గృహ నిర్మాణాలే లక్ష్యంగా తీసుకోవడానికి కారణం ఏమిటి? ఎఇ : రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా తీసుకుంది. దీనిలో భాగంగా జిల్లాలో సుమారు 7 వేల నిర్మాణాలు లక్ష్యంగా తీసుకోగా మండలానికి వాటాగా 213 గృహాలు వాటాగా వచ్చాయి. 14 గ్రామాల్లో 340 గృహాలు నిర్మించాలనుకున్నాం. ఇప్పటివరకూ 169 గృహాలు గుమ్మాల దశలో ఉన్నాయి. 7 గృహాలకు స్లాబ్ దశ పూర్తయ్యింది. మరో 164 స్లాబ్ దశలో ఉన్నాయి. మూడు నెలల్లో 213 గృహాలు నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం.ప్రశ్న : పిఎంఎవై 2.0 పథకంలో ఇప్పటివరకూ ఎన్ని దరఖాస్తులు అందాయి

# భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకోండి

**- జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేసిన ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్**
**- భూకబ్జాలపై సమగ్రంగా విచారణ జరుపుతామన్న జిల్లా కలెక్టర్**
**- కఠిన చర్యలు తీసుకుంటామన్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి**

పలనాడు జ్యోతి, బాపట్ల జిల్లా బ్యూరో ఇన్ ఛార్జ్, మార్చి 19 అక్రమాలకు భూకబ్జాలకు పాల్పడిన వారిపై, తప్పుడు నివేదికతో జిల్లా కలెక్టర్ కార్యాలయం తప్పుదారి పట్టిస్తూ భూకబ్జాలను అక్రమాలను ప్రోత్సహిస్తున్న రెవిన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు యూనియన్ డిమాండ్ చేసింది. బుధవారం ఉదయం ఏపీజేయు అధ్యక్ష, కార్యదర్శులు అన్నపరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, అరిగెల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జర్నలిస్టులు బాపట్ల జిల్లా కలెక్టర్ జె .వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి లను కలిసి ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చేసిన ఫిర్యాదులపై సమస్యలను పరిష్కరించకుండా తప్పుడు నివేదికలతో అవినీతి రెవెన్యూ అధికారులు జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ ఎన్.నాగార్జునరెడ్డి కుటుంబాన్ని బెదిరిస్తూ ఫిర్యాదులు వాపసు తీసుకోవాలని వేధింపులకు గురి చేస్తున్న కల్లూరి నాగరాజు కుటుంబం, యర్రవరపు దుర్గారావు, మన్నేపల్లి రాజేశ్వరి, గుత్తి శ్రీనివాస బాబు, యూట్యూబ్ ఛానల్, సోషల్ మీడియా గ్రూపు అడ్మిన్స్ మీద, భూకబ్జాదారులను ప్రోత్సహిస్తున్న అధికారులపై, తప్పుడు ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానల్,హాహాసోషల్ మీడియా గ్రూపు అడ్మిన్స్హాహాసమగ్రంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ నాయకులు ఎస్పీ, కలెక్టర్ లను కోరారు. జర్నలిస్ట్ నాగార్జున రెడ్డి నాకుటుంబాన్ని అవమానిస్తూ, కుటుంబ సభ్యుల పట్ల అవమానకరంగా వేధిస్తూ, బెదిరిస్తూ ఫిర్యాదులు వెనక్కు తీసుకోమని బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్న కల్లూరి నాగరాజు కుటుంబం, గుత్తి శ్రీనువాసబాబు, యర్రవరపు దుర్గారావు, మన్నేపల్లి రాజేశ్వరి, యూట్యూబ్ ఛానల్ యాజమాన్యం, అవినీతి రెవెన్యూ అధికారులపై క్రమశిక్షణ, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా పేర్నమిట్టకు చెందిన బెల్లం ప్రభాకర్ ప్రోత్సాహంతో సమాచార హక్కు చట్టం ను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ ద్వారా అక్రమ సంపాదన అలవాటు పడ్డ కల్లూరి నాగరాజు కుటుంబం పై కఠిన చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ ఎన్.నాగార్జున రెడ్డి జిల్లా ఎస్పి తుషార్ డూడిని కోరారు. జిల్లా కలెక్టర్ ఎస్పీలను కలిసిన వారిలో జర్నలిస్టులు

బడుగు విజయ భరత్, యాడ్స్ రవి, ఆట్ల బాలాజీ రెడ్డి, సుధాకర్, దిలీప్ తదితరులు ఉన్నారు.

కల్లూరి నాగరాజు కుటుంబం ఆక్రమణలు:



కల్లూరి నాగరాజు కుటుంబం దత్తక్షేత్రం కాలనీలో చేసిన ఆక్రమణలు, తప్పుడు రికార్డ్స్ సృష్టించి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం చేయడం,హాహావేటపాలెం స్ట్రైట్ కట్ కరకట్టలు తవ్వి, ఇసుక మట్టి తరలించి డంప్ చేయడం,

ఒకటిన్నరహాహాఎకరం ప్రభుత్వ సోన పోరం బోకు భూమి ఆక్రమించిన వ్యవహారం అంతా రెవెన్యూ అధికారుల సహకారంతో జరిగిందనీ ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆక్రమణలు రుజువైనప్పటికి ఈరోజు వరకు ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా పరోక్షంగా నాగరాజును అవినీతి రెవెన్యూ అధికారులు ప్రోత్సహిస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు.

యర్రవరపు దుర్గారావు అక్రమాలు:

దత్తక్షేత్రం కాలనీ లే అవుట్ నందు 6 నంబర్ ప్లాట్హాహాప్రక్కన రోడ్ మరియు రోడ్ మార్జి ఆక్రమించి అక్రమ నిర్మాణం చేస్తున్న విషయమైహాహాప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదైన ఫిర్యాదులపై విచారణ చేపట్టకుండా, వేటపాలెం తహశీల్దార్హాహాఅవినీతికి పాల్పడి స్థానికేతరురాలైన మన్నేపల్లి రాజేశ్వరికి అక్రమంగా నివేశన స్థలం మంజూరు అయిన విషయమై విచారణ చేపట్టలేదనీ, మన్నేపల్లి రాజేశ్వరి తన పొజిషన్ లో వున్న ప్లాట్ నంబర్ 6 నివేశనా స్థలం యర్రవరపు దుర్గారావు అనే వ్యక్తికీ అమ్మివేయగా, దుర్గా నుండి సయ్యద్ యూసఫ్ అనే వ్యక్తీ సదరు నివేశనా స్థలం కొనుగోలు చేసి, పక్కనున్న రోడ్ ను ఆక్రమించి అక్రమ భవన నిర్మాణం చేయడమే కాకుండా, చల్లారెడ్డి పాలెంహాహాపంచాయితీవారి జారీ చేసిన ఎన్ఓసి ద్వారాహాహాసయ్యద్ యూసఫ్ పేరుతో సర్వీస్ నంబర్ 4455205003158 విద్యుత్ సౌకర్యం పొందినారని ఫిర్యాదుల పేర్కొన్నారు. అక్రమ నిర్మాణానికి రెడ్ మార్కింగ్ చేసిన తర్వాత కూడా

అవినీతికి పాల్పడిన తహశీల్దార్, వీఆర్వోలు వాస్తవాలను ఉన్నతాధికారులకు తెలియజేయకుండా ఆక్రమణలను ప్రోత్సహిస్తున్నారని కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.

# వినియోగదారుల కేసుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలేంటి



నెల్లూరు (పలనాడు జ్యోతి )మార్చి 19 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వినియోగదారులకు సంబంధించి కేసుల పరిష్కారానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలు ఏమిటని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం లోక్‌సభలో ఆయన పలు అంశాలపై ప్రశ్నలు వేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్స్యూమర్ డిస్పోజల్ రిడ్రెసల్ కమిషన్( ఎస్ సి డి ఆర్ సి )లో గత మూడేళ్లలో వినియోగదారుల న్యాయస్థానాల్లో 2,200 కేసులు నమోదయ్యాయన్నది వాస్తవమా అని ప్రశ్నించారు. కేసుల్లో సత్వర పరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు తెలియజేయాలని కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి బి.ఎల్ వర్మ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. గత మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్( ఎస్ సి డి ఆర్ సి )లో 2,260 కేసులు నమోదయ్యాయన్నారు. గత మూడేళ్లలో మొత్తం 1686 కేసులు పరిష్కరించబడ్డాయని వివరించారు వినియోగదారుల వ్యవహారాల విభాగం వినియోగదారుల రక్షణ, సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తోందని కేంద్ర సహాయ మంత్రి వివరించారు. ప్రపంచీకరణ, సాంకేతికత, ఇ-కామర్స్ మార్కెట్లు మొదలైన కొత్త యుగంలో వినియోగదారుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చే ఉద్దేశంతో వినియోగదారుల రక్షణ చట్టం, 1986 స్థానంలో వినియోగదారుల రక్షణ చట్టం-2019 రూపొందించబడిందన్నారు. వినియోగదారుల కేసుల పరిష్కారంలో వేగం పెంచేందుకు కంఫోనెట్ పథకం కింద, జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ( ఎన్ సి డి ఆర్ సి ) 10 బెంచులు, ఆంధ్రప్రదేశ్ ఎస్ సి డి ఆర్ సి సహా రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ల( ఎస్ సి డి ఆర్ సి లు) 35 బెంచుల్లో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు సమకూర్చామన్నారు. అలాగే వినియోగదారుల కమిషన్లలో ఉన్న ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కృషి చేస్తున్నాయని వివరించారు.

# వేంపల్లె ఆర్టీసి బస్టాండును వెంటనే ప్రారంభించాలి : పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

వేంపల్లె (కడప) :పలనాడు జ్యోతి: వేంపల్లె ఆర్టీసి బస్టాండును వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్టాండును ప్రారంభించాలంటూ బుధవారం వేంపల్లె ఆర్టీసీ బస్టాండు వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి మాట్లాడుతూ వేంపల్లె మేజర్ గ్రామ పంచాయతీలో దాదాపు 40 వేల జనాభా వుంటుందని చెప్పారు. చక్రాయపేట, వేముల, వీరపునాయునిపల్లె, పెండ్లిమర్రి మండలాలకు వేంపల్లె కూడలి ప్రాంతంగా ఉందన్నారు. వేంపల్లె ఆర్టీసీ బస్టాండు నిత్యము ప్రయాణీకులతో కిట కిటలాడుతుందన్నారు. గతంలో ఉన్న పాత బస్టాండును ప్రభుత్వం కూల్చివేసి దాని స్థానంలో రూ 2కోట్ల 30 లక్షలతో కొత్త బస్టాండును నిర్మించడం జరిగిందని చెప్పారు. బస్టాండు నిర్మాణం పూర్తి అయి కూడా 5 నెలలు కావస్తున్నదని చెప్పారు. కాని ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదని చెప్పారు. ప్రయాణికులతో పాటు ముఖ్యంగా మహిళలూ, వఅద్దులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఆర్టీసీ బస్టాండు ప్రారభించక పోవడంతో నూతనంగా నిర్మించిన బాత్రూంలను కూడ తెరవక పోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇలాగే ఉంటే కొద్ది రోజులకు బస్టాండు శిథిలావస్థకు చేరుకొంటుందని చెప్పారు. కాబట్టి ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వేంపల్లె నూతన ఆర్టీసీ బస్టాండును ప్రారంభించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రయాణికులు కూర్చోవడానికి కూడ వీలు లేకుండా ఉందని చెప్పారు. బస్సుల కోసం ఎండలోనే నిలబడాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డితో కూడ ఆర్టీసీ బస్టాండు ప్రారంభంపై ఫోన్లో మాట్లాడినట్లు చెప్పారు. మంత్రి కూడ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ప్రయాణికుల కష్టాలను తొలగించేందుకు బస్టాండును ప్రారభించాలని కోరారు. అనంతరం పులివెందుల నియోజకవర్గం సమన్వయకర్త



మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బస్టాండును ప్రారంభించడానికి కూటమి నాయకులకు గాని రవాణా శాఖ మంత్రికి గాని సమయం దొరకలేదని ప్రశ్నించారు. కూటమి నాయకులు కొత్త భవనాలను నిర్మించలేరని కనీసం నిర్మించిన భవనాలకు అయిన ప్రారంభించాలని కోరారు. ఈ నెలాఖరు నాటికి ఆర్టీసీ బస్టాండును ప్రారభించక పోతే ప్రయాణికులు, ప్రజలతో కలిసి పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, వేంపల్లె మండల శాఖ అధ్యక్షుడు రామకఅష్ణ, పులివెందుల మండల శాఖ అధ్యక్షుడు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి, చక్రయపేట మండల శాఖ అధ్యక్షుడు మూలంరెడ్డి రామాంజనేయులురెడ్డి, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నకేశవ, అమర్నాథ్ రెడ్డి, రవి, ఉత్తన్న, చందు, సాయి, వినరు, రాజు, బద్రి, రమణ, ప్రయాణీకులు పాల్గన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ : ఎన్ నాగలక్ష్మి






తెనాలి( పల్నాడు జ్యోతి ) మార్చి 19, కొల్లిపరలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను బుధవారం జిల్లా కలెక్టర్: ఎన్ నాగలక్ష్మి, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో 224 మంది విద్యార్థులకు గాను 100% పరీక్షలకు హాజరైనారని మండల విద్యాశాఖ అధికారి, కె ఝాన్సీ లత జిల్లా కలెక్టర్ కు వివరించారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలను, పరిశీలించి జిల్లా కలెక్టర్ సూచనలు జారీ చేశారు. విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి అందులో అందుబాటులో ఉంచిన మెడిసిన్ పరిశీలించారు. ఎండాకాలం అయినందున తగినన్ని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ జరగకుండా పర్యవేక్షిస్తూ పగడ్బందీగా పరీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో కొల్లిపర తాసిల్దార్, సిద్ధార్థ, ఎంపీడీవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ జరగకుండా పోలీసులు అడ్డుకట్ట - రెండు పిస్టళ్లు, 17 బుల్లెట్లు స్వాధీనం

కాకినాడ రూరల్ : ఒకేసారి జీవితంలో ఏదో ఒక దొంగతనం చేసి స్థిరపడిపోవాలనే దురాలోచనకు కాకినాడ పోలీసులు అడ్డుకట్ట వేశారు. బ్యాంక్ లేదా ఏటీఎంలను దోచేద్దాం అనుకున్న ఒక పాత నేరస్తుడిని కాకినాడ పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి విషయాలను బుధవారం కాకినాడ జిల్లా పోలీసు అధికారి జి బిందు మాధవ్ సర్పవరం పోలీస్ స్టేషన్లో కేసుకు సంబంధించి విషయాలను విలేకరులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విశాఖపట్నంకు చెందిన చిటికెల నాగేశ్వరరావు గతంలో చైతన్య గోదావరి బ్యాంక్లో ఉద్యోగం చేసేవాడని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేసేటప్పుడు ఆన్లైన్ బెట్టింగ్ ఇతర వ్యసనాలకు అలవాటుపడి సుమారు 900 గ్రాముల బంగారాన్ని వాడుకుని అధికార దుర్వినియోగం చేశాడని చెప్పారు. దాంతో అతని బ్యాంక్ అధికారులు సస్పెండ్ చేశారని తెలిపారు. ఈ క్రమంలో అతనికి ఉన్న చెడు వ్యసనాలు కారణంగా అతను గతంలో పనిచేసిన ఏలేశ్వరంలోని చైతన్య గోదావరి బ్యాంక్ ఏటిఎం నుండి దొంగతనంగా పాస్ కోడ్ ఉపయోగించి రెండు లక్షల 30 వేల రూపాయలు దొంగతనంతో పాటు ఒకసారి మెడలో గొలుసు దొంగలించడం, నాలుగు సార్లు రాత్రి నేరాలు చేయడం, ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు ఎస్పీ చెప్పారు. చిటికెల నాగేశ్వరరావుపై ఐదు ప్రాంతా పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైనట్లు చెప్పారు. ఒకేసారి జీవితంలో స్థిరపడిపోదామనే ఉద్దేశంతో యూట్యూబ్ ద్వారా తెలుసుకొని బీహార్లోని ముంగర్ ఏరియాకి వెళ్లి



రెండు పిస్టళ్ళు (తుపాకులు), 17 బుల్లెట్లను కొనుగోలు చేశారన్నారు. ఈ క్రమంలో దోపిడీ చేసేందుకు ప్రయత్నం చేస్తూ విశాఖపట్నం సిటీ, రూరల్ ప్రాంతాలతో పాటు నర్సీపట్నం, ఆంధ్ర- తమిళనాడు బోర్డర్ల వద్ద రెక్కీలు నిర్వహించాడని చెప్పారు. ఈ క్రమంలో తమకు వచ్చిన సమాచారం మేరకు కాకినాడ జిల్లా గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో అతనిని అరెస్టు చేసి నేరస్తుడి నుండి బీహార్లో కొనుగోలు చేసిన రెండు పిస్టళ్ళను,17 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు.

## కృష్ణా జిల్లాలో దారుణం.. బాలికపై సామూహిక అత్యాచారం..

గన్నవరం(కృష్ణా) :పలనాడు జ్యోతి: మైనర్ బాలికపై ఎనిమిది మంది కీచకులు అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాదాపు నాలుగు రోజులపాటు ఆమెను నిర్బంధించి, అఘాయిత్యానికి పాల్పడిన తర్వాత తీసుకొచ్చి నడిరోడ్డుపై వదిలేశారు. ఆత్కూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జి.కొండూరుకు చెందిన బాలిక (14) ఈ నెల వీరపనేనిగూడెంకు వచ్చింది. 13వ తేదీ రాత్రి ఆ ఇంటి నుంచి బయటకు వచ్చేసింది. ఈ క్రమంలో ఓ యువకుడు బాలికను జి.కొండూరులో దింపుతామని నమ్మించి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# పెట్రోల్ బంకులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : డిసిపిసి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు





రాజమహేంద్రవరం:పలనాడు జ్యోతి: మార్చ్:19, తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోల్లర్ శామ్యూల్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని పలు పెట్రోలు బంకుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు పాల్గొని మాట్లాడుతూ పెట్రోల్ బ్యాంకులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. వినియోగదారులకు త్రాగునీరు, మరుగుదొడ్డి, గాలి, ఫస్ట్ ఎయిడ్ కిట్ లు ఉచితంగా అందించాలని తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలు, డెన్సిటీ మరియు కొలత పరిశీలించుకోవాలని వినియోగదారులకు సూచించారు. సేవల్లో, నాణ్యతలో లోపాలుంటే కంపెనీ సేల్స్ ఆఫీసర్ కు లేదా జిల్లా సివిల్ సప్లై అధికారి లేదా లీగల్ మెట్రాలజీ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేయాలన్నారు. మోసపోయిన వారు వినియోగదారుల కమిషన్ లో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ అధికారులు, పెట్రోల్ బంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాటు సారా నిర్మూలన: అవగాహన సదస్సు - ప్రజలందరికీ సందేశం





రాజమహేంద్రవరం:పలనాడు జ్యోతి: మార్చ్:19, 2025 – నాటు సారా నిర్మూలనకు సంబంధించిన అవగాహన కార్యక్రమం భాగంగా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన నవోదయం 2.0 కార్యక్రమంలో మంగళవారం రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని వెంకటనగరం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జిల్లా ఫ్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సిహెచ్. లావణ్య గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా, సిహెచ్. లావణ్య మాట్లాడుతూ, "నాటు సారా వినియోగం ఆరోగ్యాన్ని తీవ్రంగా నష్టం చేస్తుంది. మనం స్వయంగా ఈ వ్యసనాన్ని త్యజించి, దీనికి బానిసలు కాకూడదు. ప్రభుత్వ విధానాల ప్రకారం, నాటు సారా తయారీ, విక్రయాలు మరియు వినియోగానికి సంబంధించి ఏ బి సి కేటగిరి గ్రామాలను గుర్తించడం జరిగింది. ఈ క్రింద, వెంకటనగరమును ప్రత్యేకంగా గుర్తించామంటూ" వివరించారు. నాటు సారా వినియోగం వల్ల జరిగే అనర్ధాలు మరియు అవగాహన ముఖ్యమైన అంశాలు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, సారాను తాగితే కష్టం వచ్చే అంశాన్ని అర్థం చేసుకోవాలని, తమ సమాజంలో ఈ తప్పులను నివారించడానికి అన్ని సహాయాలు అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా,

నాటు సారా తయారీ స్థావరాలు మరియు అమ్మకాల వివరాలను పబ్లిక్ కు తెలియచేయడం ద్వారా, ఈ పోరాటంలో ప్రజల సహకారం మరింత పెరిగిపోతుంది. ఈ సంబంధం లో ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచుతూ,

వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఎమ్. శివ ప్రసాద్, రాజమహేంద్రవరం నార్త్ ఇన్స్పెక్టర్ ఆర్. త్రినాధ్, సబ్ ఇన్స్పెక్టర్ లు, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా పోలీసు, పంచాయతీ, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత టిడిపికి లేదు: మార్తి లక్ష్మి

దిశ పేరు మార్చేసి శక్తి యాప్ తెచ్చి ఏంసాధించారు?
-దిశ పనిచేసినా, మీరు పెట్టిన యాప్ పనిచేసిందా ?
-జగన్మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత టిడిపికి లేదు
-మహిళలకు గుండె ధైర్యం లాంటి దిశను కావాలనే తీసేసారు
-ఎన్నో హామీలు ఇచ్చారు .. ఒక్కటైనా అమలు చేశారా ?
-పసిపిల్లలపైకామెంట్లు చేస్తున్న ఎమ్మెల్యేపై చర్య తీసుకోవాలి
-మహిళలంటే టిడిపికి గౌరవం లేదు: మార్తి లక్ష్మి





రాజమహేంద్రవరం:పలనాడు జ్యోతి: మార్చ్:19, మహిళల రక్షణ భరోసా కల్పిస్తూ, జగనన్న తీసుకొచ్చిన దిశ యాప్ పేరు మార్చేసి శక్తి యాప్ తెచ్చిన కూటమి ప్రభుత్వానికి మహిళలంటే ఏమాత్రం గౌరవం లేదని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ మహిళ విభాగ అధ్యక్షురాలు మార్తి లక్ష్మి విమర్శించారు. దిశ యాప్ ద్వారా ఒక కాల్ చేస్తే పరుగెత్తుకొచ్చి, రక్షణ ఇస్తారనే నమ్మకం ఉండేదని ఆమె పేర్కొన్నారు. స్థానిక మార్గాని ఎస్టేట్ లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ దిశ యాప్ వలన జగనన్నకు మంచి పేరు వస్తోందన్న ఉద్దేశ్యంతో పేరు మార్చేసి శక్తి యాప్ అంటున్నారని విమర్శించారు. దిశ యాప్ పెట్టి మొబైల్ ఫోన్ చేతితో ఊపేస్తే మహిళలకు రక్షణ వచ్చేసినట్టా అని హెూమ్ మంత్రి అనిత వ్యాఖ్యానించడం శోచనీయమని మార్తి లక్ష్మి విమర్శించారు. మరి పేరు మార్చి శక్తి యాప్ గా పెట్టినపుడు చంద్రబాబు కూడా మొబైల్ ఫోన్ అటూ ఇటూ ఊపారు కదామరి వెంటనే మహిళలకు రక్షణ వచ్చిందా అని ఆమె ప్రశ్నించారు. తిరుపతిలో ముగ్గురు అమ్మాయిలను కిడ్నాప్ జరిగితే మీ యాప్ ఎక్కడికి వెళ్లిందని మార్తి లక్ష్మినిలదీశారు. అంతకుముందు పిఠాపురంలో ఓ మహిళపై అత్యాచారం జరిగితే మీ యాప్ ఏమైందని, నిద్రపోయిందా అని ఆమె ప్రశ్నించారు. అలాగే హెూమ్ మంత్రి నియోజకవర్గంలోనే ఓ మహిళను కిడ్నాప్ చేసి తీసుకుపోయిన ఘటన ఇప్పటికీ ఏమైందో కూడా తెలీలేదన్నారు. దిశ యాప్ పేరు మార్చి శక్తి యాప్ పెట్టేముందు కనీసం మహిళల రక్షణ గురించి ఆలోచించారా అని ఆమె నిలదీశారు. జగన్మోహన్ రెడ్డిని విమర్శించడానికి టీడీపీ వాళ్ళు సరిపోరన్నారు. జగన్ పెట్టిన దిశ యాప్ మహిళలకు గుండె దిర్యంగా ఉండేదని మార్తి లక్ష్మి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతోందని, ఈ కాలంలో ఇది చేసాం అని చెప్పుకోడానికి ఏముందని ఆమె ప్రశ్నించారు. యాప్ పెట్టేసి నిద్రపోయారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికీ దిశ యాప్ వలన రక్షణ కల్పిస్తోందని ఆమె పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి చెప్పిన ప్రతిపనీ చేసారని, హామీలు అన్నీ నెరవేర్చారని మార్తి లక్ష్మి పేర్కొన్నారు. మరి అధికారం కోసం ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఒక్క హామీ అయినా నెరవేర్చిందా అని ఆమె నిలదీశారు. కూటమిలో ఉన్నవాళ్లు మీలో మీరు కొట్టుకోడానికే సమయం సరిపోతుందని ఆమె ఆరోపించారు. ఇక ప్రజలకు ఏమిచేస్తారని ఆమె ప్రశ్నించారు. మహిళలంటే టీడీపీ వాళ్లకు ఏమాత్రం లేదని, నాకు కొడుకు ఉన్నాడు, నీకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు అంటూ చివరకు పసిపిల్లలనుద్దేశించి కూడా సిటీ ఎమ్మెల్యే కామెంట్లు చేయడం దారుణమని, పైగా మేము పరిధి దాటితే అని కూడా మాట్లాడ్డం వింతగా ఉందని అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేసారు. పరిధి దాటగలమని మేమూ అనగలమని, అయితే మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి నేర్పిన విధానంలో గౌరవంగా వెళ్తామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మధ్యలో మజ్జి నూకరత్నం,వి. కృష్ణవేణి, మార్గాని సుశీల, అనురాధ, సత్య కుమారి పాల్గొన్నారు.

# విద్యుత్ భారాలపై చిత్తశుద్ధితో వ్యవహరించాలి

కడప : పలనాడు జ్యోతి: మార్చ్:19,విద్యుత్ భారాలపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి అన్నారు. మంగళవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏ.పీ. ట్రాన్స్ కోకు 2014–19 కాలానికి సంబంధించి రూ.1050 కోట్లకు పైగా మిగులు వచ్చింది. ఆ మేరకు ట్రూ డౌన్ ద్వారా వినియోగదారులకు చార్జీలు తగ్గించబోతున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు తగ్గించకపోగా రూ.15,485 కోట్లు అదనంగా సర్దుబాటు చార్జీల భారాన్ని ప్రజలపై వేసిందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి. విద్యుత్ భారం తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు.

కేంద్రం ప్రజలను దోచుకుంటుంది

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతి విమర్శించారు. ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దాని ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇంకా ఈ దోపిడీ ఎంత కాలం కొనసాగుతుంది అని విజయ జ్యోతి ప్రశ్నించారు.

# బిసి సంక్షేమ సంఘం బలోపేతం చేయడానికి 26 జిల్లాల్లో నూతన కమిటీలు ఏర్పాటు



రాజమహేంద్రవరం:పలనాడు జ్యోతి: మార్చ్:19, :రాష్ట్ర వ్యాప్తంగా బిసి సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నూతన కమిటీలను ఏర్పాటుచేస్తున్నామని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఇన్ఛార్జి వెలగల నూకాలమ్మ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావులు వెల్లడిరచారు. స్థానిక దానవాయిపేటలోని ప్రసన్న మైండ్ అండ్ పర్సనాలిటీ కౌన్సిలింగ్ సెంటర్లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నూకాలమ్మ యాదవ్, వై నాగేశ్వరరావులు మాట్లాడుతూ జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో గత 40ఏళ్ళగా బిసిల హక్కుల కోసం పోరాటం జరుగుతుందన్నారు. ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితంగా ప్రభుత్వం నుండి అనేక జీవోలను సాధించుకోగలిగామన్నారు. బిసిలకు చట్టసభలలో 50శాతం రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బిసి కోటా, కుల గణన, బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు వంటి డిమాండ్ల సాధనకు సంఘాన్ని మరింతగా బలోపేతం చేసి ముందుకు వెళుతున్నామన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సిఎం చంద్రబాబు నాయకత్వంలో గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు. మూడు ఎమ్మెల్సీలలో ఇద్దరు బిసిలను ఎంపిక చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇవ్వడం, నామినేటెడ్ పదవుల్లో 50శాతం బిసిలకు అవకాశం కల్పించడం పట్ల ధన్యవాదలు తెలియజేశారు. బిసిలకు ప్రాధాన్యత ఇవ్వడం, బిసి హాస్టల్స్కు సన్నబియ్యం సరఫరా చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బిసిలు ఇంకా రాజకీయ చైతన్యం పొందాలని ఆ దిశగా వారిని నడిపించడానికి బిసి సంక్షేమ సంఘం పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే విద్యావంతుడు, విశ్రాంత డిఎస్పీ, సైకాలజిస్ట్ నామగిరి బాబ్జిని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు నియామకపత్రాన్ని నామగిరి బాబ్జికి అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించి, ప్రస్తుతం సైకాలిజిస్ట్గా సమాజానికి సేవలు అందిస్తున్న నామగిరి బాబ్జి బిసి సంక్షేమ సంఘంలో పనిచేయడానికి ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. నామగిరి బాబ్జి మాట్లాడుతూ సమాజాన్ని, జీవితాన్ని అధ్యయనం చేసిన తాను బిసి సంక్షేమ సంఘం ద్వారా బిసిల అభ్యున్నతికి పాటుపడాలని నిర్ణయించుకున్నానన్నారు. ప్రభుత్వాలు కూడా ఎవరు గట్టిగా అడిగితే వారినే పట్టించుకునే పరిస్థితి ఉందని, ప్రభుత్వాలను గట్టిగా అడగడంలో బిసిలు వెనకబడిపోయారన్నారు. జనాభాలో 60శాతం కన్నా ఎక్కువగా బిసిలు ఉన్నా తక్కువగా చూపుతున్నారన్నారు. బిసి జన గణన జరిగితేనే వారు ఎంత శాతం ఉన్నది స్పష్టం అవుతుందన్నారు. బిసిలకు అన్ని రంగాలలో 50శాతం అవకాశాలు దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నామగిరి బాబ్జిని బిసి సంక్షేమ సంఘం నాయకులు శాలువా, పూలబొకే, పూలదండలతో సత్కరించారు. అలాగే బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గన్నాబత్తుల శ్రీనివాస్ను, బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం నగర అధ్యక్షునిగా కాపరపు ధనసాయి కిరణ్, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గండుబోయిన మూర్తిలను నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు లద్దిక మల్లేష్, జిల్లా అధ్యక్షులు పొడుగు శ్రీను, రాష్ట్ర నాయకులు బత్తుల నాగేశ్వరరావు, కెకె సంజీవరావు, లక్కోజు వీరభద్రరావు(లక్కోజి), అనుపోజు వెంకటరమణ, ధమరసింగ్ బ్రహ్మజీ తదితరులు పాల్గొన్నారు

# మహిళల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం



భీమవరం:పలనాడు జ్యోతి: మహిళలు, బాలికల భద్రతే లక్ష్యంగా ప్రవేశపెట్టిన శక్తి యాప్, మహిళలకు ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పి అద్నాన్ నయీం అస్మీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శక్తి బృందాలను డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు మేరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బుధవారం స్థానిక ఎస్పి కార్యాలయంలో శక్తి బృందాల టీములను ఎస్పి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి జిల్లా వ్యాప్తంగా 30 మంది సిబ్బందితో ఐదు శక్తి బృందాలను ఏర్పాటు చేశారు. శక్తి బృందాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి వారు చేయాల్సిన విధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టిసి బస్టాండ్లు, ముఖ్య కూడళ్లలో నిఘా ఉంటుందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఐదు బృందాలు ప్రధాన కార్యాలయం -2, భీమవరం-1, నర్సాపురం-1, తాడేపల్లిగూడెం -1 సబ్ డివిజన్లలో విధులు నిర్వహిస్తారన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్నకు వచ్చే ఎస్ఓఎస్ కాల్స్, డయల్ 112/100 కాల్స్తో సంఘటనా స్థలానికి ఈ టీములు వెళ్తాయన్నారు. కాల్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చూస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి వి.భీమారావు, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పిఎంవివి.సత్యనారాయణ, డిఎస్పి రావూరి గణేష్ జయసూర్య,నరసాపురం డిఎస్ఫి శ్రీవేద, పోలీసులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభుని హుండీ ఆదాయం రూ. 28.10 లక్షలు

పెద్దాపురం, పలనాడు జ్యోతి: మార్చ్:19, కాకినాడ జిల్లా పెద్దాపురం మండలంలో తొలి తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తిరుపతి శ్రీశృంగార వల్లభ స్వామి వారి దేవస్థానంలో స్వామివారి హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు నిర్వహించారు. స్వామివారి మూడునెలలకు హుండీ ఆదాయం రూ.21,40,696,అన్నదానం హుండీ ద్వారా .6,69,950, మొత్తం రూ.28,10,646 ఆదాయం సమకూరినట్టు ఆలయ ఈవో వడ్డీ శ్రీనివాస్ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమం లో దేవాదాయ ధర్మాదాయ శాఖ,అధికారులు కాకినాడ డివిజనల్ ఇన్స్పెక్టర్ వి. ఫణిరెంద్ర కుమార్, తిరుపతి గ్రామ సర్పంచ్ శ్రీ మెయిళ్ల కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం గ్రామస్తులు, దేవస్థానం



అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు ,పెద్దింటి నారాయణాచార్యులు, కాండ్రకోట చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది లావణ్య ,హరిబాబు,శ్రీనివాస్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

శ్రీకాకుళం పలనాడు జ్యోతి: మార్చ్:19,ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ఖాన్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణా తరగతులను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా వస్తున్న సాంకేతికతను అందిపుచ్చుకుని నైపుణ్యాభివృద్ధిని పొందాలన్నారు. కాలానుగుణంగా కార్యాలయాలకు ఉపయోగపడే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఎక్సెల్ షీట్స్ తదితర వాటిపై కంప్యూటర్లో శిక్షణ తీసుకొని సాంకేతికత నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.

# సంపాదకీయం

## ఎండమావి

భారతీయ యువత కలలసౌధంగా ఊహించుకున్న అమెరికా ఓ ఎండమావిగా తయారైంది. అమెరికా ఫస్ట్ నినాదంతో రెండోసారి అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆ దేశ చరిత్రలోనే అతి పెద్ద బహిష్కరణల పర్వం మొదలైంది. అక్కడ తగిన పత్రాలు లేకుండా ఉన్న విదేశీయులలో 7.25 లక్షల మంది భారతీయులున్నారని, వారిలో 17,940 మందిని పంపేందుకు ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే చిన్నారులు, మహిళలుసహా వందలమంది అమానవీయ పరిస్థితుల్లో కాళ్లకు, చేతులకు సంకెళ్లతో ఇండియా చేరుకున్నారు.

మన దేశం నుంచి అమెరికా వెళ్తున్న వారిలో అత్యధికులు అత్యున్నత నైపుణ్యం కలిగిన వారు. హెచ్1 బి వీసా కలిగిన వారిలో 2000 సంవత్సరం నాటికి 57 శాతం గ్రాడ్యుయేట్లు ఉంటే 2021 నాటికి 34 శాతానికి తగ్గింది. అదే సమయంలో పోస్టుగ్రాడ్యుయేట్ల సంఖ్య 31 శాతం నుంచి 57 శాతానికి పెరిగింది. గూగుల్, మైక్రోసాఫ్ట్ సిఇఒలు సుందర్ పిచారు, సత్యా నాదెళ్ల లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ఎందరో భారతీయ యువత తమ కలలను నెరవేర్చుకునేందుకు అమెరికా ఇతర పశ్చిమ దేశాలకు వెళ్లాలనుకుంటున్నారు. వారిలో అత్యధికులు మధ్యతరగతి వారే. మన దేశంలోనే తగిన అవకాశాలున్నాయనే భరోసా ఇవ్వడంలో మన పాలకులు వైఫల్యమవుతూనే ఉన్నారు. అందువల్లే ప్రధాని నరేంద్రమోడీ సొంత రాష్ట్రం, ఆర్థికంగా ఎదిగిన గుజరాత్ నుంచి, భారతదేశ ఆహారపు గిన్నెగా ప్రసిద్ధి చెందిన పంజాబ్ నుంచి వచ్చిన వారు సైతం ట్రంప్ అమానవీయ 'సత్కారాన్ని' పొందాల్సి వచ్చింది. తమ దేశంలోకి తగిన పత్రాలు లేకుండా ప్రవేశించిన వారిని వెనక్కి పంపే హక్కు ఆయా దేశాలకు ఉంటుంది. యుద్ధ నేరస్తులను సైతం చేతికి బేడీలు వేసి పంపకూడదని ఐరాస నిబంధనలు చెబుతున్నాయి. వాటన్నింటిని కాలరాసి, యుద్ధ నేరస్తుల్లా సైనిక విమానాల్లో పంపడంపై కొలంబియా, మెక్సికో లాంటి చిన్నదేశాలు సైతం ప్రశ్నించి, నిలదీసినా%ొా% ట్రంప్‌తో సమావేశంలో నోరుమెదిపేందుకు 56 ఇంచ్‌ల ఛాతీ ఉన్న, ప్రపంచలోనే అత్యధిక జనాభా ఉన్న మన దేశానికి ప్రధాని సాహసించలేదు. మతం పేరుతోనూ, జాతి పేరుతోనూ గంభీరోపన్యాసాలిచ్చే, రెచ్చగొట్టే సంఘీయుల గొంతూ పెగల్లేదు. వృత్తి నిపుణులకిచ్చే హెచ్1 బి వీసాలు, విద్యార్థుల వీసాలను సైతం కుదించడంతో నష్టపోయే వారిలో అత్యధికులు భారతీయ యువతే. పాలస్తీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం గొంతు విప్పినందుకు తప్పుడు ఆరోపణలతో 120 వీసా రద్దు చేసి, ఇమ్మిగ్రేషనల్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) అధికారులు అపార్ట్‌మెంట్‌కు పదేపదే వెళ్లడం, అంతకుముందే అదే వర్సిటీ విద్యార్థి మహ్మద్ ఖలీల్ అదృశ్యం కావడంతో భయపడి భారతీయ పిహెచ్‌డి విద్యార్థిని, కొలంబియా వర్సిటీలో టీచింగ్ అసిస్టెంట్ రంజన్ శ్రీనివాసన్ కెనడా పారిపోయారు. తప్పు చేసినందుకు కాదని, వాక్ స్వాతంత్ర్యాన్ని వినియోగించుకున్నందుకు తన భవిష్యత్‌ను అమెరికా తలకిందులు చేసిందన్న ఆమెకు భరోసా ఇచ్చే సత్తా మన పాలకులకుందా?

మన దేశంలో పరిస్థితి చూస్తే నిరుద్యోగ మహమ్మారి రోజురోజుకూ విజృంభిస్తోంది. నయా ఉదారవాద విధానాలతో నానాటికీ ప్రభుత్వ కొలువులు కనుమరుగవుతున్నాయి. గౌరవ ప్రదమైన ఉద్యోగం, స్థిరత్వం, ఆర్థిక భద్రత కోసం తాపత్రయపడుతున్న మధ్యతరగతి అమెరికా లాంటి దేశాల వైపు చూస్తోంది. బైడెన్ హయాంలో కూడా గత ఏడాది 1100 మంది భారతీయులను తగిన పత్రాలు లేవంటూ వెనక్కి పంపడంతోపాటు లక్షా 70 వేల మందిని నిర్బంధించింది. కానీ, యుద్ధ నేరస్తుల్లా వ్యవహరించలేదు. ఇక దశాబ్దాల క్రితం వెళ్లి అక్కడున్న వారు సైతం ట్రంప్, ఆయన మంత్రుల ప్రకటనలతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. నిబంధనలు ఏవిధంగా మార్చేస్తారో, వెనక్కి పంపిస్తారేమోనన్న ఆందోళనలో గడుపుతున్నారు. జాత్యహంకారంతో ఏ క్షణంలో ఎవరు తుపాకీతో కాల్చేస్తారో తెలీని పరిస్థితీ ఉంది. అత్యధిక పనిగంటలు, కనీస సదుపాయాలు లేకుండా పనిచేసే వారూ అధికంగానే ఉన్నారు.

సరైన పత్రాలు లేకుండా విదేశాలకు వెళ్లడాన్ని సమర్థించనక్కరలేదు. కానీ, ప్రజాస్వామ్య దేశంగా నిత్యం గొప్పలు చెప్పుకునే అగ్రరాజ్యం అమెరికా అహంకారంతో మన పౌరుల పట్ల వ్యవహరించిన దుర్మార్గాన్ని నిలదీయొద్దా? ఇప్పటికైనా ఈ అన్యాయంపై మౌనం వీడాలి. దౌత్యం అంటే అడుగులకు మడుగులొత్తడం కాదన్న వాస్తవాన్ని ఆచరణలో పెట్టాల్సిందే! అదే సమయంలో సుదీర్ఘ లక్ష్యాల పేరుతో కలల ప్రపంచాన్ని చూపడం మాని వాస్తవంలో సమస్త మానవ సౌభాగ్యానికి చేయాల్సింది చేయాలి. కార్పొరేట్లకు బ్యాంకుల నుంచి దోచిపెట్టిన రూ.16 లక్షల కోట్లను సక్రమంగా వెచ్చించి వుంటే ఎంతమంది భారతీయులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కలిగి ఉండేదో, ఎంతమంది గౌరవ ప్రదంగా బతికేవారో ఆలోచించాలి. ఎండమావుల వెంబడిపోయే దుస్థితి లేకుండా చేయాల్సింది పాలకులే! ఆ విధంగా ఒత్తిడి పెంచాల్సిన బాధ్యత అందరిదీ!

## నకరికల్లు మండలం లో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం



నకరికల్లు (పల్నాడు జ్యోతి) : నకరికల్లు మండలంలోని రూపెనగుంట్ల తురకపాలెం గ్రామాల్లో " పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కె. దేవదాస్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంట బిరుపట్ట దశలో ఉన్నది. ఈ దశ నుండి గింజ పాలు పోసుకొని గింజ గట్టిపడేంతవరకు వరి పొలంలో రెండు అంగుళాల మందం నీరు తప్పనిసరిగా ఉండేలాగా రైతులు చూడాలని తెలియపరిచారు. ప్రస్తుతం వరిలో అగ్గి తెగులు కనిపిస్తుంది. ఈ తెగులు లక్షణాలు ఆకులపై ముదురు గోధుమ రంగు అంచుతో మధ్యలో బూడిద రంగు గల నూలు కండాకారపు మచ్చలు ఏర్పడి క్రమేపి అవి ఒకదానితో ఒకటి కలిసిపోయి ఆకులు ఎండిపోయి తగలబడినట్లు కనిపిస్తాయి. ఈ అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ 75% 0. 6 గ్రామ్స్ లేదా ఐసోప్రోపోతయోలిన్ 40% 1.5 మిల్లీ లీటర్లు లేదా కాసుగామైసిన్ 2.5 మిల్లీలీటర్లు చొప్పున లీటర్ నీటికి కలిపి పంట పై పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపాలెం సర్పంచ్ ఎన్. దాసయ్య ,గ్రామ నాయకులు, రైతులు, ఎంపీఓ కే.హనుమంతరావు పాల్గొన్నారు.

# మనసులో మాట

## ఆరుపదుల వయసులోనూ ఆగని పతకాల వేట





ఆరు పదుల వయసు దాటినా అలుపెరుగని క్రీడాస్ఫూర్తి భవానీ జోగి. రన్నింగ్, త్రోయింగ్, జంపింగ్... అథ్లెటిక్స్‌లో ఏ 'ఫీల్డ్ అండ్ ట్రాక్' ఈవెంట్‌లో పాల్గొన్నా పతకాన్ని ఆమె పక్కాగా పట్టేస్తారు. ఈమధ్య శ్రీలంకలో జరిగిన పోటీల్లో మొత్తం అయిదు పతకాలు సాధించి... దేశ ప్రతిష్ఠను పెంచారు. "వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమే. ఎన్నాళ్ళు బతికామనేది ముఖ్యం కాదు, జీవితంలో మనకు సంతోషం కలిగించే పనులు ఎంతకాలం, ఎంత పరిపూర్ణంగా చేస్తున్నామనేదే ప్రధానం" అని చెబుతారామె.

భవానీ స్వస్థలం కర్ణాటకలోని హసన్ జిల్లా సకలేశ్‌పూర్. ఆమె తల్లి ఆరోగ్య శాఖలో ఆయాగా పని చేసేవారు. భవానీ క్రీడల్లో మునిగిపోతే చదువు దెబ్బతింటుందని ఆమె భయం. దీంతో క్రీడాకారిణి కావాలనే చిన్ననాటి కలను భవానీ తనలోనే దాచుకోవాల్సి వచ్చింది. చదువు పూర్తయ్యాక ఆమె మైసూరులోని ఒక ఆసుపత్రిలో నర్సుగా చేరారు. ఏడాది తరువాత వివాహం, తరువాత అమ్మాయి పుట్టడంతో కుటుంబ వ్యవహారాల్లో బిజీ అయిపోయారు. ఆ సమయంలోనే అనూహ్యమైన అవకాశం ఆమెకు వచ్చింది. భవానీ క్రీడాసక్తి గురించి తెలుసుకున్న తోటి సిబ్బంది ఆరోగ్య శాఖ నిర్వహించే వార్షిక క్రీడా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. దీనికి ఆమె భర్త, అత్తగార్ల ప్రోత్సాహం తోడైంది. ఆ పోటీల్లో రాణించడంతో భవానీలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఫిట్‌నెస్ కోసం శిక్షణ తీసుకున్నారు. త్రోయింగ్‌లో సాధన చేశారు. అయితే... మంగళూరుకు బదిలీ కావడం, కొన్నాళ్ళకే ఒక ప్రమాదంలో ఆమె భర్త తీవ్రంగా గాయపడి మరణించడంతో... కుమార్తె బాగోగులు చూసుకోవడం కోసం అభ్యాసానికి విరామం ఇవ్వాల్సి వచ్చింది.

"అప్పట్లో ఏడాదికి పైగా డిప్రెషన్లో ఉన్నాను. దేని మీదా ఆసక్తి ఉండేది కాదు. నేనేమైపోతానోనని మా బంధువులు, సహోద్యోగులు భయపడ్డారు. 'దిగులు నుంచి బయటపడాలంటే నువ్వు బిజీగా ఉండాలి. మళ్ళీ క్రీడల మీద దృష్టి పెట్టు' అని సలహా ఇచ్చారు. నా రెండో ఇన్నింగ్స్ అలా ప్రారంభమయింది" అంటూ ఆ రోజులను గుర్తు తెచ్చుకున్నారు భవానీ. 1998లో 'ఓపెన్ మాస్టర్స్'లో ప్రవేశించిన ఆమె ఇప్పటివరకూ వందకు పైగా స్వర్ణ, డెబ్భైకి పైగా రజత పతకాలు సాధించారు. ఆమె గెలుచుకున్న పతకాల సంఖ్య రెండువందలకు పైనే.

భవానీ మంచి స్విమ్మర్ కూడా. నలభయ్యేళ్ళ వయసులో... తన కుమార్తెతో పాటు స్విమ్మింగ్ నేర్చుకున్నారు. నాలుగు నెలల్లోనే ఒక జాతీయ టోర్నమెంట్‌లో పాల్గొని... 'ఫార్టీ ప్లస్ కేటగిరీ'లో మూడు స్వర్ణ పతకాలు సాధించారు. స్విమ్మింగ్ కోచ్‌గా పలువురికి శిక్షణ ఇచ్చారు. అలాగే యక్షగాన కళాకారిణిగా రంగస్థలం మీద తన ప్రతిభను ఆమె చాటుకుంటున్నారు. మంగుళూరులో నిర్వహించిన 'కరావళి' ఉత్సవాల్లో, వివిధ రాష్ట్రస్థాయి కార్యక్రమాల్లో సుప్రసిద్ధ కళాకారులతో కలిసి ప్రదర్శనలిచ్చారు.

అయిదేళ్ళ క్రితం నర్సింగ్ సూపరింటెండెంట్‌గా రిటైరయ్యాక... మనవలతో కాలక్షేపం చేస్తూనే, స్పోర్ట్స్ ఈవెంట్లలో పాల్గొంటున్నారు. గత నెల శ్రీలంకలో నిర్వహించిన '35వ వార్షిక మాస్టర్స్ (ఓపెన్) అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్'లో... వివిధ విభాగాల్లో మూడు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం సాధించారు. "ఇప్పుడు నా వయసు అరవై నాలుగేళ్ళు. నాకు ఓపిక ఉన్నంత వరకూ పతకాలు సాధించడానికి ప్రయత్నిస్తూనే ఉంటాను. నేను గెలుచుకొనే ప్రతి పతకం మరో పతకాన్ని సాధించాలనే స్ఫూర్తిని నాలో ప్రేరేపిస్తా ఉంటుంది" అంటున్నారు భవానీ.

## మొబైల్ గేమ్స్ బెస్ట్'పర్ఫార్మెన్స్' టిప్స్

మొబైల్ గేమ్స్ తరచుగా ఆడుతుంటారా! దీంతో మొబైల్ వేడుక్కుతోందా! అయితే అలా కాకుండా చేయడానికి ఒక ట్రిక్కు ఉంది. ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ కేవలం సమాచారం తెలుసుకోడానికే పరిమితం కాదని ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. యువతకు అదో 'ఆట'పట్టు. పబ్జీ, బీజీఎంఐ, మైన్‌క్రాఫ్ట్, పోకెమన్ సహా పలు ఆటలకు వేదికగా మొబైల్ నేడు మారింది. అదే పనిగా ఆడటంతో డివైస్ వేడెక్కుతుంది. ఫలితంగా దాని జీవిత కాలం సైతం దెబ్బతింటుంది. ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.




## సాబుదానా థాలీ పీట్



కావలసినవి: సగ్గుబియ్యం – ఒకటిన్నర కప్పు, బంగాళదుంపలు – రెండు, జీలకర్ర – అర టీస్పూన్, పల్లీలు – నాలుగు టేబుల్‌స్పూన్లు, అల్లం – చిన్నముక్క, కొత్తిమీర – ఒక కట్ట, నిమ్మరసం – ఒకటీస్పూన్, పంచదార – ఒక టీస్పూన్, ఉప్పు – తగినంత, నూనె – తగినంత.

తయారీ విధానం: సగ్గు బియ్యాన్ని శుభ్రంగా కడిగి రాత్రంతా నానబెట్టుకోవాలి. బంగాళదుంపలను ఉడికించి, పొట్టుతీసి గుజ్జుగా చేసుకోవాలి. పల్లీలను వేయించి పొడి చేసుకోవాలి. ఉదయాన్నే సగ్గుబియ్యంలో నీళ్లన్నీ తీసివేసి బంగాళదుంపల గుజ్జు వేసి కలుపుకోవాలి. జీలకర్ర, పల్లీల పొడి, అల్లం, కొత్తిమీర, పంచదార, నిమ్మరసం, తగినంత ఉప్పు వేసి మరోసారి కలుపుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి ఒక చెంచా నూనె వేసి పాన్‌పై సమంగా అంటేలా రాయాలి. అర చేతులకు కొద్దిగా నూనె రాసుకుని మిశ్రమాన్ని కొద్దిగా చేతుల్లోకి తీసుకుంటూ థాలీ పీట్‌లు ఒత్తుకోవాలి. వీటిని పాన్‌పై వేసి రెండు వైపులా కాల్చుకోవాలి. పాన్ పెద్దగా ఉంటే ఒకేసారి రెండు మూడు థాలీ పీట్‌లు వేసి కాల్చుకోవచ్చు. చట్నీ లేదా టొమాటో కెచప్‌తో సర్వ్ చేసుకుంటే ఇవి చాలా రుచిగా ఉంటాయి.

## గరం మసాలా

కావలసిన పదార్థాలు: జీలకర్ర– అర కప్పు, ధనియాలు– అర కప్పు, దాల్చిన చెక్క– పది, లవంగాలు– రెండు స్పూన్లు, ఎండు మిర్చి– మూడు, యాలకులు– 20, బిర్యానీ ఆకు– పది, శొంఠి – రెండు స్పూన్లు, మిరియాలు– రెండు స్పూన్లు, షాజీర– రెండు స్పూన్లు.

తయారుచేసే విధానం: పైన పేర్కొన్న సుగంధ ద్రవ్యాలన్నిటినీ ఓ ప్లేటులో వేసి రెండు మూడు రోజులు ఎండలో పెట్టాలి. ఆ తరవాత పాన్‌లో ధనియాలు వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇలాగే ఒక్కో సుగంధ ద్రవ్యాన్ని వేయించుకుని చల్లారాక మిక్సీలో పడితే గరం మసాలా రెడీ. చల్లారిన పొడిని సీసాలో పోసి అవసరమైనప్పుడు ఉపయోగించుకోవచ్చు.

# ఆయుష్

## వానల్లో... ఆరోగ్యంగా...



దంచి కొడుతున్న వానలతో చల్లబడిన వాతావరణం ఆహ్లాదాన్ని కలిగించడంతో పాటు, కొన్ని రుతుపరమైన ఇబ్బందులనూ తెచ్చి పెడుతూ ఉంటుంది. కాబట్టి వాటి మీద ఓ కన్నేసి ఉంచి, మెలకువగా వ్యవహరిస్తూ ఉండాలి.

రుతువుల పరంగా వేర్వేరు కాలాల్లో వేర్వేరు ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. వానా కాలంలో వాత, పిత్త దోషాలు కలిగిన వారికి వివిధ రకాల రుగ్మతలు తిరగబెడుతూ ఉంటాయి. అవేంటంటే...

వాత: వేసవి ఫలితంగా భూమిలో బిగదీసుకుపోయిన వాయువులు, ఆమ్ల సహిత వాతావరణం మూలంగా, వాతం పెరిగి, వానాకాలంలో జీర్ణశక్తి సన్నగిల్లుతుంది.

పిత్త: వానాకాలంలో క్షీణించిన జీర్ణశక్తి మూలంగా వేసవిలో వేడి పెరగడంతో పాటు, పిత్తం కూడా పెరుగుతుంది. వానాకాలం చల్లని వాతావరణం చెలరేగిన వెంటనే లక్షణాలు ఇబ్బంది పెట్టడం మొదలుపెడతాయి.

ఆయుర్వేద చికిత్సలతో...వర్ష రుతువులో వాతం పెరగడం, పిత్తం పేరుకుపోవడం మూలంగా ఈ కాలంలో కొన్ని రకాల సమస్యలు విపరీతంగా వేధిస్తాయి. కాబట్టి వాతం, పిత్తాలను సమతుల్యం చేసే ఆహారపుటలవాట్లు, జీవనశైలి మార్పులను స్వాగతించాలి. లేదంటే వర్ష రుతువులో వేధించే టైఫాయిడ్, కలరా, కామెర్లు, జలుబు, దగ్గు మొదలైన ఇబ్బందులు తప్పవు. ఈ రుగ్మతలు దరి చేరకుండా ఉండాలంటే అభ్యంగనం లేదా నూనెతో మర్దన, స్వేదనం, బస్తి చికిత్సలను క్రమం తప్పక అనుసరించాలి.

అభ్యంగనంవర్షాకాలంలో పెరిగే కీళ్ల నొప్పులు, ఎముకల నొప్పుల నుంచి విముక్తి పొందడానికి అభ్యంగనం ఆచరించాలి. వర్షాకాలంలో వన్నె తగ్గి, నిర్జీవంగా తయారయ్యే చర్మానికి కూడా ఈ చికిత్స ఎంతో మేలు చేస్తుంది. చర్మానికి తేమ, మెరుపులను ఇవ్వడంతో పాటు ఎముకలు బలపడేలా చేస్తుంది అభ్యంగనం. నూనెతో మర్దన తర్వాత తీసుకునే ఆవిరి స్నానం వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకుని విషతుల్య వ్యర్థాలు శరీరం నుంచి బయటకు వెళ్లిపోతాయి. ఫలితంగా వాపులు, నొప్పులు తగ్గడంతో పాటు బిగుసుకుపోయిన కీళ్లు వదులవుతాయి.

స్వేదనందీన్లో రెండు రకాల చికిత్సలు ఉంటాయి. ఔషధ మొక్కల ఆకులను ఉడికించి ఉపయోగించే 'పత్ర స్వేదనం' చికిత్స వల్ల ఆర్థ్రయిటిస్ నొప్పులతో పాటు, ఎముకలు, కీళ్లకు సంబంధించిన వెన్ను సంబంధ స్పాండిలోసిస్ సమస్యలు కూడా అదుపులోకి వస్తాయి. రుక్ష స్వేదనం అనే ఉష్ణ చికిత్స వల్ల రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్ నొప్పులు తగ్గుముఖం పడతాయి.

బస్తి (ఎనీమా)ఈ చికిత్సలో వాడే నూనెలు, ఇతర కషాయాలు వాత దోషాన్ని హరిస్తాయి. వాత దోషం మూలంగా శరీరంలో చేరుకున్న మలినాలు నూనె లేదా కషాయ ఎనీమాల వల్ల బయటకు వెళ్లిపోతాయి.

జలుబు, దగ్గులకు ఆయుర్వేద చికిత్స!

వర్షాకాలం జలుబు, దగ్గు అత్యంత సహజం. ఈ రుగ్మతలను తేలికగా వదిలించుకోవాలంటే....

కొన్ని చుక్కల నిమ్మరసం, చిటికెడు దాల్చినచెక్క పొడి, అర చెంచా తేనెలను కలిపి రోజూ రెండు పూటలా తీసుకోవాలి.

రోజంతా గోరువెచ్చని నీళ్లు తాగుతూ ఉండాలి. వేడినీళ్లు జలుబు, దగ్గు, గొంతు నొప్పులకు కారణమయ్యే వైరస్‌లతో పోరాడే శక్తినిస్తాయి. అలాగే శరీరంలోని ఇన్‌ఫెక్షన్లను బయటకు తోలి, శరీరానికి సరిపడా హైడ్రేషన్‌ను అందిస్తాయి.

రోజుకొక ఉసిరి కాయ తింటూ ఉన్నా కాలేయం ఆరోగ్యం భేషుగ్గా ఉండి, రక్త ప్రసరణ మెరుగై వ్యాధికారక క్రిముల నుంచి రక్షణ పొందగలుగుతాం!

అవిసె గింజలను నీళ్లలో చిక్కబడేవరకూ ఉడికించి, వడకట్టాలి. ఈ కషాయంలో నిమ్మరసం, తేనెలను కలిపి తీసుకున్నా జలుబు, దగ్గులు తగ్గుతాయి.

నల్లమిరియాలు, బెల్లం, జీలకర్ర నీళ్లలో మరిగించి, తీసుకున్నా జలుబు, దగ్గు వల్ల పట్టేసిన ఛాతీ వదులై ఊపిరి అందుతుంది.

క్యారట్ రసం తాగడం వల్ల జలుబు దరి చేరకపోగా, వచ్చిన జలుబు కూడా త్వరగా తగ్గిపోతుంది.

ఆయుర్వేద చికిత్సలతో జ్వరాలు బలాదూర్!ఆయుర్వేదం జ్వరాలను రెండు రూపాల్లో అంచనా వేస్తుంది. జ్వరాన్ని జ్వరంగానూ లేదా ఇతర రుగ్మతల లక్షణంగానూ పరిగణించి, తదనుగుణ చికిత్స అందిస్తే రుగ్మత అదుపులోకి వస్తుంది. రుతువును బట్టి ఆ కాలంలో వచ్చే జ్వరాలకు ఆయుర్వేదంలో వేర్వేరు పేర్లు ఉన్నాయి. వర్ష రుతువులో వచ్చే జ్వరాలకు ఆయుర్వేదంలో 'వతజ జ్వరం' అని పేరు. ఈ జ్వరాలకు ఆయుర్వేదంలో చక్కని చిట్కాలు ఉన్నాయి.


గ్లాసుడు నీళ్లలో చిటికెడు దాల్చినచెక్క పొడి, చిటికెడు మిరియాలపొడి కలిపి వేడి చేసి, నిమ్మరసం కలుపుకుని తాగితే జ్వరంతోపాటు, గొంతు నొప్పి కూడా తగ్గుతుంది. జీలకర్ర అద్భుతమైన యాంటీసెప్టిక్! జీలకర్ర పొడి కలిపి మరిగించిన నీటిలో తేనె కలుపుకుని తాగితే వర్షాకాల సంబంధ జ్వరాలు తగ్గుముఖం పడతాయి. జ్వరంతో పాటు విపరీతమైన జలుబు, దగ్గు కూడా ఉంటే గోరువెచ్చని తేనెలో పావు చెంచా దాల్చిన చెక్క పొడి కలిపి రోజుకు మూడు సార్లు తీసుకోవాలి.

డెంగ్యు జ్వర చికిత్స!ఆయుర్వేదంలో ఈ జ్వరాన్ని 'దండక జ్వరం' అంటారు. ఈ జ్వరం వేధిస్తున్నప్పుడు తేలికగా అరిగే గంజి ఆహారంగా ఇవ్వాలి. తులసి, యాలకులు వేసి కాచిన కషాయాన్ని ఇవ్వాలి. కారాలు, నూనెలు తగ్గించి వండిన ఆహారం ఇవ్వాలి. పునర్నవ మూలికతో తయారైన కషాయంతో డెంగ్యు జ్వరం అదుపులోకి వస్తుంది. అలాగే వ్యాధి నిరోధకశక్తిని పెంచడం ద్వారా పరోక్షంగా ఈ జ్వరం తగ్గేలా చేయవచ్చు. కాబట్టి రోగనిరోధ శక్తిని పెంచే తులసి నీళ్లను రోజంతా తాగించాలి. అలాగే రోజు మొత్తంలో 10 నుంచి 15 తులసి ఆకులు నమిలించాలి. డెంగ్యు జ్వరాన్ని తగ్గించే 'ధతుర' మూలికను ఆయుర్వేద వైద్యుల పర్యవేక్షణలో వాడాలి. మెంతి ఆకులతో తయారుచేసిన తేనీరు తాగుతూ, ద్రాక్ష, దానిమ్మ రసాలు తీసుకున్నా డెంగ్యు జ్వరం తగ్గుముఖం పడుతుంది.

# ఓం అంతర్యామి

## మౌనమే గురువు!





శిష్యులకు సద్గురువులు చేసే బోధలు కొన్ని సందర్భాల్లో చాలా విచిత్రంగా ఉంటాయి. ఒక్కొక్కరిదీ ఒక్కో విధానం. కొందరు అనుగ్రహభాషణాలతో, మరికొందరు ఆచరణాత్మకమైన పద్ధతుల్లో బోధిస్తారు. దక్షిణామూర్తిగా మౌనంగానే ఉపదేశించి శిష్యులలో జ్ఞానజ్యోతి వెలిగించిన పరమ శివుడి కథ సుప్రసిద్ధం. సూఫీ గురువు జునైద్‌ది కూడా అదే మార్గం.

జునైద్ సుదీర్ఘమైన ఉపన్యాసాలు ఇవ్వలేదు. చెవిలో ఏదో మంత్రాన్ని చెప్పలేదు. మౌనంగానే శిష్యుడిలోని దుర్గుణాలను తొలగించాడు. ఒక మహనీయుడిగా తీర్చిదిద్దాడు.

జునైద్ ప్రఖ్యాతి చెందిన ఒక సూఫీ గురువు. ఆయన గొప్పతనం విన్న అల్ హిలాజ్ అనే వ్యక్తి ఆయనను కలవాలనుకున్నాడు. ఎంతో శ్రమపడి వెతుకుతూ, వెతుకుతూ చివరకు జునైద్ ఉన్న చోటును చేరుకున్నాడు.

అల్ హిలాజ్‌ను చూసిన జునైద్ 'అక్కడే కూర్చో!' అని సైగ చేశాడు. ఒక్క మాట కూడా మాట్లాడలేదు. కొంతసేపటి తరువాత 'వెళ్ళిపో!' అన్నట్టు సైగచేసి, ఇంటి లోపలకు వెళ్ళిపోయాడు. మరుసటి రోజు కూడా అలాగే జరిగింది. ఇది రోజులో, వారాలో, నెలలో కాదు, రెండు సంవత్సరాల పాటు ఇదే తంతు కొనసాగింది. అయితే అల్ హిలాజ్ పట్టువదలని విక్రమార్కుడిలా తన ప్రయత్నాన్ని కొనసాగించాడు.

రెండేళ్ళ తరువాత, జునైద్ అతణ్ణి చూసి నవ్వి, దగ్గరకు వచ్చి 'కూర్చో!' అన్నట్టు సైగ చేశాడు. అలా మరో రెండేళ్ళు గడిచాయి. మొత్తం ఆ నాలుగేళ్ళలో ఒక్క మాట కూడా అతనితో జునైద్ మాట్లాడలేదు. నాలుగేళ్ళ తరువాత, తన పాదాల వద్ద కూర్చున్న అల్ హిలాజ్ తల మీద తన చేతిని ఉంచాడు. మళ్ళీ మౌనమే. ఇంకో రెండేళ్ళు గడిచాయి.

ఆరు సంవత్సరాలు పూర్తయ్యాక, అల్ హిలాజ్ కళ్ళలోకి జునైద్ సూటిగా చూస్తూ "నీకు ఇవ్వదలచుకున్న బోధనూ, శిక్షణనూ ఇచ్చాను. ఇక నువ్వు ఇక్కడ నుంచి వెళ్ళిపోవచ్చు" అన్నాడు.

అల్ హిలాజ్ కృతజ్ఞతా బాష్పాలతో ఆయన పాదాలను కడిగి అక్కడి నుంచి ఆనందంగా వెళ్ళిపోయాడు.

ఆ ఆరేళ్ళ కాలంలో వారి మధ్య ఏం జరిగింది? ఆయన కానీ, ఈయన కానీ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. మరి ఆయన ఏం బోధించినట్టు? ఈయన ఏం నేర్చుకున్నట్టు?

ఆ తరువాత అల్ హిలాజ్ పేరుపొందిన గురువయ్యాడు. అతనికి వేల మంది శిష్యులయ్యారు. ఒక రోజు తన అనుభవాన్ని అతను వివరిస్తూ..

"నా గురువు జునైద్ మొదటి రోజు నాతో మాట్లాడకుండా కేవలం సైగ చేసినందుకు నాకు చాలా కోపం వచ్చింది. క్రమ క్రమంగా అది తగ్గుతూ వచ్చింది. ఆయన మీద ఉన్న కోపం రెండేళ్ళకు పూర్తిగా నశించింది. అప్పుడు ఆయన నన్ను దగ్గరకు రమ్మన్నారు. కానీ నాతో ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అప్పుడు నాలో కోపం లేదు కానీ దుఃఖం ప్రారంభమయింది. రెండు సంవత్సరాలు బాధపడ్డాను. ఆ బాధ కూడా క్రమంగా తగ్గింది. చివరకు అది అంతరించి, తెలియని మౌనం నన్ను ఆవరించింది.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
గురువారం.20.03.2025

# రైతులను గాలికొదిలేసిన చంద్రబాబు

కడప :పలనాడు జ్యోతి: చంద్రబాబు, కరువు ఇద్దరూ కవల పిల్లలు, పంటలు కరువు వల్ల తీవ్రంగా దెబ్బతిన్నాయి, రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏమాత్రం ఆదుకోకుండా గాలికి వదిలేసాడని వైసీపీ కడప జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు మద్దతు ధర లేదు, విత్తనాల సరఫరా కూడా లేదన్నారు. బడ్జెట్ లో రైతులకు కేటాయింపులే ఆరకోరా, అందులో ఖర్చు చేసేది ఎంతో కూడా తెలియదన్నారు. నేను విజనరీ అని చెప్పుకోవడం తప్ప చంద్రబాబుకు విజన్ అంటూ లేదన్నారు. బుధవారం వైసీపీ కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడారు.హెు అనకాపల్లిలో చెరుకు రైతు పంటను కాల్చేసుకున్నాడు అన్నారు.మన రాష్ట్రంలో 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడ్డారు అని తెలిపారు. అన్నదాత సుఖీభవ అన్నాడు తప్పఒక ఏడాది గడిచినా రైతుకు 20వేలు ఇవ్వలేదు అన్నారు.పంట ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా రైతులను ఈ ప్రభుత్వం గాలికి వదిలేసింది అన్నారు.ఇలాంటి అబద్దాలతో అధికారంలోకి వచ్చి మోసం చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేదు అన్నారు.శనగ పంట దిగుబడి సగమే వచ్చింది..దానికీ మద్దతు ధర లేదు అని తెలిపారు.గతంలో చంద్రబాబు పెట్టిన బీమా బకాయిలను జగన్ చెల్లించారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.హెు ఆనాడు జగన్ బీమా ప్రీమియం ప్రభుత్వం చెల్లించింది అన్నారు.హార్టికల్చర్ పంటలకు కూడా మేము మద్దతు ధర ప్రకటించాం అని తెలిపారు.ఇలా రైతులను గాలికి వదిలేసిన చెత్త ప్రభుత్వం ఉందంటే అది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే అన్నారు.



ఇప్పుడు మామిడి పూత రాలిపోతోంది..వాళ్ళను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అన్నీ వర్గాలు ఈ 11 నెలల పరిపాలనను నిశితంగా పరిశీలిస్తున్నారు,తప్పనిసరిగా రైతులు, ప్రజలు వీళ్ళకు బుద్ధి చెప్తార, చొక్కా పట్టుకుని నిలదీస్తారని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు పులి సునీల్ కుమార్,హెు జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య , నాగేంద్రా రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, బీహెచ్హెు ఇలియాస్,హెు గుంటి నాగేంద్ర, మునిశేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# నవుడూరు సెంటర్లో ఆక్రమణల తొలగింపు

వీరవాసరం :పలనాడు జ్యోతి: నవుడూరు సెంటర్లో ఆర్అండ్బి రహదారిని ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను ఎట్టకేలకు తొలగించే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో కొంతమంది ఆర్అండ్బి రోడ్డు మార్గాన్ని ఆక్రమించుకొని వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఆక్రమణల వల్ల కొంతకాలంగా ఇక్కడ ట్రాఫిక్ ఏర్పడి వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇబ్బందులు తొలగించాలంటూ అనేకమంది అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆక్రమణల తొలగింపు ప్రక్రియలో భాగంగా అటు ఆక్రమణదారులు, ఆర్అండ్బి శాఖాధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆక్రమణదారులకు అనుకూలంగా హైకోర్టు కొంతకాలం స్టే విధించినప్పటికీ ఆర్అండ్బి అధికారులు వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ఆక్రమణలను తొలగించాలంటూ ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలో సంవత్సర కాలంగా ఆక్రమణల తొలగింపు కొన్ని కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. చివరికి ఆక్రమణల తొలగింపునకు తీసుకోవాల్సిన అన్ని ముందస్తు చర్యలూ నవుడూరు పంచాయతీ అధికారులు ఆర్అండ్బి అధికారులు తీసుకోవడంతో ఆక్రమ తొలగింపునకు ఎటువంటి అడ్డంకులు లేకుండా తొలగించే ప్రక్రియ చేపట్టారు. వీరవాసరం ఎస్ఐ ఎం.రాజ్కుమార్ బందోబస్తు మధ్య ఆర్అండ్బి అధికారి మూర్తి, పంచాయతీ కార్యదర్శి మాణిక్యం, ఇతర



పంచాయతీరాజ్ శాఖ అధికారుల సమక్షంలో ఆక్రమణల తొలగింపు జరుగుతోంది

# వ్యవసాయానికి తోడ్పాటు అందించండి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





పలనాడు జ్యోతి, బాపట్ల జిల్లా బ్యూరో ఇన్ ఛార్జ్, మార్చి 19 వ్యవసాయంపై ఆధారపడిన జిల్లాలోని రైతులకు బ్యాంకర్లు అధిక రుణ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున నిరుపేదల జీవనోపాధి పెంచడానికి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. బ్యాంకు అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా రుణ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం సూర్య ఘర్, చేనేతలకు ముద్ర రుణాలు, అన్ని విభాగాల కార్పొరేషన్ రుణాలు, కిసాన్ డ్రోన్స్, ఎన్ ఎల్ ఎం పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలన్నారు. గేదెల బీమా కొరకు పశుబీమా పథకం అమలుపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉత్పత్తి రంగాల అభివృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అన్ని రంగాలకు కలిపి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ.10,054 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.9,321 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రూ.1,154 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.862 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.514 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.168 కోట్లు పంపిణీ చేశామన్నారు. మిగిలినవి ఇతర రంగాలకు రుణాలు అందజేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.13,444 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని బ్యాంకర్లకు లక్ష్యాలు నిర్దేశించగా 93.50 శాతానికి చేరినట్లు వివరించారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.12,569 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. గడిచిన రెండు నెలలు, రానున్న 20 రోజుల్లో నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు. కౌలు రైతులకు రూ.100 కోట్లు రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 1. 89 లక్షల మంది కౌలు రైతులకు కార్డులు జారీ చేశామన్నారు. వారికి ప్రస్తుతం రూ.55 కోట్లు రుణం ఇవ్వగా, పంట రుణాలు అందించాలన్నారు. 7,900 చేనేత కుటుంబాలకు రుణ సదుపాయం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పొదుపు మహిళా సంఘాలకు లక్ష్యం మేరకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. ముద్ర రుణాల మంజూరులో ప్రస్తుతం 44.40 శాతం లక్ష్యం కాగా, నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని పలు సూచనలు చేశారు. నిరుపేదల జీవనోపాధి వృద్ధి కలగాలంటే రుణాల లక్ష్యాలు మరింత అధికం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న అంశాలపై బ్యాంకర్లు దృష్టి సారించి సహకరించాలన్నారు. ఈ సమావేశం ఆర్.బి.ఐ ఎల్డీఓ అభిషేక్, నాబార్డ్ డీడీఎం రవికుమార్, ఎల్ డి ఎం శివకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్పో'ను సద్వినియోగం చేసుకోవాలి

నరసాపురం :పలనాడు జ్యోతి: నరసాపురంలో నిర్వహించే 'హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్పో'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. న్యూఢిల్లీ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఫర్ హ్యాండీక్రాఫ్ట్స్ వారి ఆధ్వర్యంలో నరసాపురంలో నిర్వహించనున్న 'హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్పో'ను ప్రజలు తిలకించాలని కలెక్టర్ తెలిపారు. మనం వివిధ సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబించే వస్తు, వస్త్ర ప్రదర్శనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మార్చి 21 నుంచి 25వ తేదీ వరకూ ఉదయం 11 గంటల నుండి రాత్రి 8 గంటల వరకూ నరసాపురం రుస్తుంబాద కొత్త కాలవ రోడ్డులోని ఇంటర్నేషనల్ లేస్ ట్రేడ్ సెంటర్ వద్ద 'హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్ పో'ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎక్స్ పోలో దేశంలో ప్రసిద్ధిగాంచిన హ్యాండీ క్రాఫ్ట్స్, ఫ్యాషన్ జ్యుయిలరీ, గృహోపకరణాలు, హెూమ్ ఫర్నిషింగ్, లేసు ఉత్పత్తులు, కలంకారీ శారీస్, ఫ్యాషన్ హ్యాండ్ బ్యాగ్స్, రెడీమేడ్ వస్త్రాలు, తదితర వస్తువుల ప్రదర్శన, అమ్మకం ఉంటుందన్నారు.

# అనారోగ్యంతో ఆశా కార్యకర్త మృతి


ఉండి : పలనాడు జ్యోతి: ఉండి మండలం వాండ్రం గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త తేలి మాలతి (39) అనారోగ్యంతో మృతి చెందారు. దీనికి సంబంధించి సహచర ఆశా కార్యకర్తలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మాలతి కొంతకాలంగా అనారోగ్యానికి గురి కావడంతో ఇటీవల తన పుట్టిల్లు భీమవరం మండలం వెంపలో ఉంటున్నారని, మంగళవారం మృతి చెందడంతో వాండ్రం తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారని తెలిపారు. 2006 నుంచి ఆశా కార్యకర్తగా పని చేస్తున్న ఆమె గ్రామంలో అందరికీ అందుబాటులో ఉంటూ మన్ననలు పొందిందని, ఆమె మృతి పట్ల సంతాపం, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సీతకి వయసు తో వచ్చిన కష్టాలు పాపం..!



సీతారామం సినిమా తో తెలుగు లో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. హిందీలో ఈమె సినిమాల్లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది.. అంతకు ముందే సీరియల్స్ లో కూడా ఈ అమ్మడు చాలానే పాపులారిటీని సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం దక్కిన స్టార్ డమ్.. సూపర్ హిట్ మాత్రం ఆమెకు ఇన్నాళ్ల సినీ కెరీర్ లో దక్కలేదనే చెప్పాలి. దుల్కర్ సల్మాన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సీతారామం సినిమాలో సీత పాత్రకు అచ్చు గుద్దినట్లుగా అద్భుతంగా సెట్ అవ్వడంతో ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు.. ఇంకా కూడా అవుతూనే ఉన్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుసగా సినీ ఆఫర్లు దక్కించుకుంటున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. ఒక పాత్ర కోసం వేశ్య గృహంలో ఉండాల్సి వచ్చిందని చెప్పిన మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న సవాళ్లు గురించి పలు ఆసక్తికర విషయాలను చెప్పింది. ఇదే సమయంలో ఆమె తన వయసు గురించి కాస్త అసహనంతో మాట్లాడింది. నా వయసు ప్రస్తావన వచ్చిన ప్రతి సారి కూడా చాలా మంది పెళ్లి గురించి అడుగుతూ ఉంటారని.. ప్రేమ లో పడలేదా అంటూ ఆశ్చర్యంగా ఫేస్ పెడతారు అంటూ మృణాల్ పేర్కొంది. నా వయసు 30 ఏళ్లు అంటూ చెప్పగానే మీరు పెళ్లి చేసుకోవాల్సిన సమయం వచ్చినట్లుంది.. పెళ్లి పై మీ యొక్క అభిప్రాయం అంటూ చాలా మంది ప్రశ్నలతో ముంచెత్తుతున్నారు. ఎన్నో సార్లు సమాధానం చెప్పినా కూడా ప్రేమ గురించి నన్ను ఎప్పుడూ ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రేమ గురించి నాకంటూ ఒక అవగాహణ ఉందని మృణాల్ పేర్కొంది.

# వెబ్ సిరీస్ లో ఊర్మిళ దుమారం తప్పదా?




బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళ మండోత్కర్ నాలుగేళ్లగా సినిమాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అవకాశాలు రాక...సరైసనన పాత్రలు దొరకక గ్యాప్ ఇచ్చిందా? అన్నది క్లారిటీ లేదు గానీ..ఊర్మిళ తెరపై ఎప్పుడు కనిపించినా ఓ సంచలనమే అన్నది వాస్తవం. యాభైకి చేరువలోనూ ఊర్మిళ ధగధగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వెండి తెరపై మెరిసిన అమ్మడు బుల్లి తెరపైనా తనదైన మార్క్ వేసింది. పలు రియాల్టీ షోలను హెూస్ట్ చేసి ఐడెంటీ వేసింది. ప్రస్తుతం డిడ్ సూపర్ మామ్స్ సీజన్ -3రని హెూస్ట చేస్తోంది. తాజాగా ఊర్మిళ వెబ్ సిరీస్ లకు సై అనేసింది. 'తివారీ' అనే వెబ్ సిరీస్ కి కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేస్తుంది. తల్లి -కుమార్తె నేపథ్యంలో సాగే స్టోరీ కావడంతో ఆ రెండు పాత్రలు కూడా ఆమె పోషిస్తుందిట. పాత్రలకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటుందిట. గత ఆరు నెలలుగా అదే పనిలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పాత్రల గురించి స్పందించింది. ' నాలోని నటికి తివారీ సవాల్ విసురుతుంది. ఇందులో అనుబంధాలే కాదు.. ఊహించని మలుపు యాక్షన్ సన్నివేశాలు..రొమాంటిక్ సీన్లు ఉంటాయని' రివీల్ చేసింది. మొత్తానికి ఊర్మిళ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ గట్టిగానే ఊపేటట్లు కనిపిస్తుంది. స్టార్ హీరోయిన్ గా కొనసాగినంత కాలం బాలీవుడ్ ని ఓ ఊపు ఊపేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా చల్లబడింది. కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదు. ఈ క్రమంలో కొంత గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు ఓటీటీని షేక్ చేయడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లోకి స్టార్ హీరోయిన్లు సైతం ఎంట్రీ ఇస్తున్నారు. ఈక్రమంలో అక్కడా పోటీ వాతావరణం కనిపిస్తుంది. ఒకరికొకరు పోటీ పడుతూ సత్తా చాటుతున్నారు. వెండి తెరను మించి ఓటీటీ బోల్డ్ కంటెంట్ లో విచ్చలవిడిగా నటించడానికి ఎలాంటి అడ్డంకులు పెట్టడం లేదు. ఛాన్స్ ఇవ్వాలే గానీ.. దర్శకుడి సృతజాన్మతకని మించి పెర్ఫార్మెన్స్ ఇస్తున్నారు. మరి ఆ రకంగా ఊర్మిళ కూడా రేసులో నిలుస్తుందా? అన్నది చూడాలి. ఊర్మిళ తెలుగులోనూ అంతే ఫేమస్. ఆమె 'అంతం'..'గాయం'..'అనగనగా ఒక రోజు' లాంటి తెలుగు చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# మంచి ఆఫర్లు రాబడుతున్న 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్'



'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియా సర్కిల్స్ లో మంచి సంచలనం సృష్టించింది. చిత్రాన్ని ఎక్కువ మంది ప్రేక్షకులను చేరుకోవడానికి మేకర్స్ తమ ప్రయత్నాలను రెట్టింపు చేస్తున్నారు. ఇంతకుముందు విడుదల చేసిన క్రేజీ ట్రైలర్ మరియు ప్రమోషనల్ సాంగ్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇది బయ్యర్ల నుండి మంచి ఆఫర్లు రావడానికి దోహదపడినట్లు సమాచారం. 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' చుట్టూ నెలకొన్న హైప్ దృష్ట్యా ఈ సినిమా ఆంధ్ర నైజాం మరియు సీడెడ్ ఏరియాలకు బయ్యర్లు సుమారు 3 కోట్ల కోట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. యునిక్ కాన్సెప్ట్.. ప్రత్యేకమైన కథనం ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా సినిమా ప్రీ క్లైమాక్స్ పార్ట్ ఎప్పుడూ చూడని ఎమోషన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని అంటున్నారు. అలాగే సంగీతం సినిమాటోగ్రఫీ మరియు క్రిస్పీ ఎడిటింగ్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని పేర్కొంటున్నారు. దీన్ని బట్టి చూస్తే 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా మంచి బిజినెస్ డీల్ తో ముగించే అవకాశం ఉందని అనుకోవచ్చు. సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ లో విశ్వంత్ - మాళవిక సతీషన్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఫ్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ మరియు స్వస్తిక సినిమా బ్యానర్స్ పై నిరంజన్ రెడ్డి - వేణు మాధవ్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.






ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ రెడ్

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)